రంగారెడ్డి

సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229

పేజీలు : 08 వెల : 04/-

ప్రచురణ : హైదరాబాద్ సంపుటి : 01, సంచిక : 49, ఎడిటర్ : పోలగోని రాజేష్, శుక్రవారం 11-4-2025

కోటగట్టులో ఘనంగా సీతా రామచంద్రస్వామి రథోత్సవం

3లో

తాలిబన్ల మరో వికృత చర్య.. కేశాలు అందంగా అలంకరించుకున్నా జైలుకే!

3లో

# వర్ష బీభత్సం

# నేలకొరిగిన పంటలు



- పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- సంగారెడ్డి జిల్లాలో ఒకరు, నల్లగొండ జిల్లాలో మరొకరి
- దుర్మరణం మూడు రోజుల పాటు వర్ష సూచన
- అప్రమత్తంగా ఉండాలి అధికారులకు సిఎం ఆదేశం

హైదరాబాద్ : అకాల వర్షాలు రాష్ట్రంలోని పలు జి ల్లాల్లో జనజీవనం స్తంభించింది. పెద్ద ఎత్తున పంట నష్టం చోటుచేసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో కోతకు వచ్చిన పంట నేలకొరిగింది. అకాల వర్షానికి సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో పిడుగుపాటుకు ఒక కాలేజీ విద్యార్థి మరణించారు. జిల్లాలోని కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన సంపత్ కుమార్ తన స్నేహితులతో కలిసి కాలేజ్ నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం వస్తుండడంతో రోడ్డు పక్కన ఉన్న చెట్టుకింద నిలుచున్నారు. అదే సమయంలో పిడుగుపడి సంపత్ కుమార్ అక్కడిక్కడే మృత్యువాత పడగా, మిగతా విద్యార్థులు గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు.

నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం అములురు గ్రామంలో గ్రొరెల కాపరి మేకల చిన్న రాములు పిడుగుపాటుకు గురై మరణించారు. తనకు ఉన్న 70 గ్రొర్రెలను మేపుకుంటుండగా అకాల వర్షం చోటుచేసుకోవడంతో చెట్టు కింద తలదాచుకునేందుకు వెళ్లాడు, ఈ క్రమంలో అకస్మాత్తుగా పిడుగుపడి రాములు అక్కడికక్కడే మృతిచెందారు.

**పదికిలోల రాళ్ల వర్షం...**గురువారం సిద్దిపేట జిల్లాలో కురిసిన వర్షాలకు తీవ్రంగా పంటనష్టం వాటిల్లింది. జిల్లాలోని మైసంపల్లి గ్రామంలో వడగళ్లతో వర్షంతో పాటు పది కిలోల బరువుగల రాళ్లవర్షం కురియడంతో గ్రామస్థులను భయబ్రాంతులకు గురయ్యారు.

**మరో రెండు రోజులు వర్షం..**ఇదిలా ఉండగా, బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనంతో వచ్చే రెండు రోజులపాటు తేలికపాటు నుంచి మోస్తారు వర్షాలతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు ఈదురు గాలులు, గాలి వేగం గంటకు 30- నుంచి 40 కిలోమీటర్ల మేరకు ఉండే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని హైదరాబాద్ జంటనగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చెల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్‌నగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

**నగరంలో వాన ఇబ్బందులు...**హైదరాబాద్‌లో ఈదురుగాలులతో వర్షం కురియడంతో జంటనగరాల ప్రజలు, వాహనదారులు %-% ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. హైదరాబాద్‌లో %-% చాలా ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షాలకు పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. అనూహ్యంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. మియాపూర్, మదీనాగూడ, చందానగర్, లింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, మేడ్చల్, దుండిగల్ తదితర ప్రాంతాల్లో రాత్రి వరకు వర్షం పడింది. భారీ గాలులకు కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి ప్రాంతాల్లో వర్షం పడడానికి ముందు ఉరుములు, మెరుపులతో ఈదురుగాలి ప్రారంభయింది. వేగంగా వీస్తున్న గాలులతో అటుగా వెళ్లే వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాజల్స్, ఫిల్మ్ నగర్ ప్రాంతంలో ఈదురు గాలులతో వర్షం కురిసింది. అకస్మాత్తుగా పడుతున్న వర్షంతో వాహనదారులు, పాదచారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**అప్రమత్తంగా ఉండండి : సిఎం రేవంత్ రెడ్డి**

రాజధాని నగరం హైదరాబాద్ జంటనగరాలతో పాటు పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరో రెండు రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు వివిధ జిల్లాల్లో కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ సూచనలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు.



## తీహార్ జైలుకు రాణా

- ప్రత్యేక విమానంలో యుఎస్ నుంచి రాణా తరలింపు
- గట్టి బందోబస్తు మధ్యపాలం విమానాశ్రయంలోదిగిన విమానం
- కట్టుదిట్టమైన భద్రతమధ్య జైలుకు ఎట్టకేలకుచిక్కిన ముంబై పేలుళ్లకుట్రదారుడు

న్యూఢిల్లీ : ముంబై ఉగ్రదాడుల కేసు నిందితుడు తహవూర్ హుస్సేన్ రాణాను దేశానికి తీసుకువచ్చే ప్రక్రియ పూర్తయింది. ఈ విషయంపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) గురువారం అధికారిక ప్రకటన వెలువరించింది. రాణాను విజయవంతంగా భారత్‌కు తీసుకువ చ్చామని , అరెస్టు చేసి, తీహార్ జైలుకు ముందుగా తరలించామని ఎన్ఐఎ తెలిపింది. జైలు నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా రాణాను ఎన్ఐఎ కోర్టులో హాజరుపర్చారు. తీహార్ జైలులోని హై సెక్యూరిటీ విభాగంలోనే ఇకపై ఆయన వి చారణ జరుగుతుంది. ఇక ఆయనపై సమగ్ర విచారణకు రంగం సిద్ధం అయింది. 2008 నాటి ముంబై నరమేథం ఘటనలో ఇప్పుడు దర్యాప్తు సంస్థలు నిర్ణీత లక్ష్యం చేరుకున్నాయని ఎటువంటి ప్రతిబంధకాలు తలెత్తలేదని ప్రకటనలో వివరించారు. అమెరికాలో ఉంటున్న రాణాను చట్టపరమైన అవరోధాలు తొలిగిన తరువాత ప్రత్యేక విమానంలో ఇక్కడి పాలంవిమానాశ్రయానికి తీసుకువచ్చారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో తీసుకువెళ్లారు. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీసుకున్న చొరవ ఫలితం ఇది. ఈ విషయంలో తమతో పాటు అమెరికాకు చెందిన న్యాయశాఖ, యుఎస్ స్కై మార్షల్, ఇతర దర్యాప్తు సంస్థలు కీలక పాత్ర పోషించాయని వివరించారు. అమెరికా

మిగతా 2లో



## దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి

- ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్
- 1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి

(విజయవాడ): మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేయనున్నారు.

## దేశం విడిచి వెళ్లొద్దు.. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై లుక్‌ఔట్ నోటీసులు..

### క్వార్ట్జ్ అక్రమ మైనింగ్, రవాణా కేసు

అక్రమ మైనింగ్ కేసులో వైసీపీ నేత, మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది. తాజాగా.. ఏపీ పోలీసులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. పోలీసులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి మూడు సార్లు నోటీసులు ఇచ్చారు.. అయినా ఆయన విచారణకు హాజరు కాలేదు. 12 రోజులుగా కాకాణి, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

అక్రమ మైనింగ్ కేసులో వైసీపీ నేత, మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది. తాజాగా.. ఏపీ పోలీసులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. గురువారం మాజీ




మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై లుక్ఔట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు.. అన్ని ఎయిర్‌పోర్ట్‌లు, సీపోర్టులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఇప్పటికే హైకోర్టులో కాకాణి ముందస్తు బెయిల్ తిరస్కరణకు గురైంది. కాకాణి వేసిన అనుబంధ పిటిషన్‌ను హైకోర్టు డిస్‌మిస్ చేసింది. ఇప్పటికే.. పోలీసులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి మూడు సార్లు నోటీసులు ఇచ్చారు.. అయినా ఆయన విచారణకు హాజరు కాలేదు. 12 రోజులుగా కాకాణి, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వీరి ఆచూకీ కోసం ఎస్పీ కృష్ణకాంత్ నేతృత్వంలో ఆరు పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ముమ్మరంగా గాలిస్తున్నాయి.క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగంపై పొదలకూరు పోలీసు స్టేషన్‌లో కాకాణి సహా పలువురిపై కేసు నమోదైంది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఏ4గా చేర్చారు.

## గ్రామ గ్రామానికి విత్తనం



హైదరాబాద్ : రాష్ట్రంలో రైతులందరికి నాణ్యమైన విత్తనాలను అందించడమే లక్ష్యంగా గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనం- అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంద ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరా వు తెలిపారు. జూన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి చేతుల మీదుగా గ్రామ గ్రామానికి విత్తనం కార్యక్రమాన్ని

మిగతా 2లో



2లో


## అణు ఒప్పందంపై ఇరాన్ అంగీకరించకపోతే.. సైనికచర్య తప్పదు: ట్రంప్

## స్లాట్ బుకింగ్ గ్రాండ్ సక్సెస్



హైదరాబాద్ : ప్రజలకు సులువుగా న్యాయమైన, వేగవంతమైన సేవలు అందించడ మే లక్ష్యంగా సబ్ రిజిస్ట్రార్ కా ర్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురువారం నుంచి స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి వ చ్చిందని, ఇక్కడ వచ్చే ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. రెవెన్యూ విభాగంలో ఏ సంస్కరణ చేపట్టినా, ఏవిధానపరమైన నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలోనే ఉండాలని అధికారులకు ఆయన సూ చించారు. తొలిరోజు స్లాట్ బుకిం గ్ అమలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనను

మిగతా 2లో



## అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం.. బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదు : కెటిఆర్

హైదరాబాద్: ఎస్ఆర్‌డిపి పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఫలక్ నుమా ఆర్ఒబిని పట్టించుకునే పరిస్థితి లేదు అని ఆరోపించారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని,శిల్పా లే అవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి అని విమర్శించారు. శాస్త్రిపురం ఆర్ఒబి పనులు ఎక్కడికక్కడ నిలిచిపో యాయని అన్నారు. పూర్తయిన వాటికి

మిగతా 2లో

# తీహార్ జైలుకు రాణా

ఉన్నతాధికారులు కూడా తగు విధంగా స్పందించారు.మొత్తం మీద ఆపరేషన్ సక్సెస్ , ఇక విచారణ పరిధి ఉందని తెలిపారు. ఢిల్లీలో రాణాను ముందుగా ఎక్కడికి తరలిస్తారనేది ఎన్ఐఎ కానీ ఇతర సంస్థలు కానీ వెల్లడించలేదు. రాణా ఢిల్లీకి చేరుకున్నాడని తెలియగానే స్థానిక పాటియాలా కోర్టు వద్ద హడావిడి నెలకొంది. సీనియర్ అడ్వకేట్ దయాన్ కృష్ణన్, ప్రత్యేక పిపి నరేందర్ మాన్ ఎన్ఐఎ తరఫున వాదన విన్పించేందుకు న్యాయస్థానానికి వచ్చారు. పాటియాల కోర్టు వద్ద విలేకరులను పోలీసు బలగాలు అనుమతించలేదు. కనీసం ఫోటోలు కూడా తీసుకోనివ్వలేదు.

**ప్రధాని మోడీ దౌత్యం ..ట్రంప్ ప్రకటన**

ప్రధాని నరేంద్ర మోడీ ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు రాణా తరలింపు , అప్పగింత విషయాన్ని ట్రంప్ వద్ద ప్రస్తావించారు. తరువాత ఈ విషయంపై కదలిక ఏర్పడింది.ఫిబ్రవరి 14వ తేదీన జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో రాణా అప్పగింతకు తాము అంగీకరిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనితో ఆయన భారత్ రప్పింత ఏర్పాట్లు జరిగాయి. అమెరికా, ఇండియా సంబంధిత నేరస్తుల తరలింపు చట్టం పరిధిలో భాగంగా రాణా తరలింపు జరిగింది. అప్పటివరకూ లాస్ ఏంజెల్స్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో ఉన్న రాణాను తరలించారు. భారత్‌లో చట్ట ప్రక్రియను ఎదుర్కొనేందుకు రాణాను భారత్‌కు అప్పగిస్తున్నామని అప్పట్లో ట్రంప్ తెలిపారు.

ఈ పరిణామం మోడీ దౌత్య విజయంగా మారింది. తనను భారత్‌కు అప్పగించరాదని న్యాయపరంగా న్న అవకాశాలన్నింటిని రాణా వాడుకున్నారు. హెబియస్ కార్పస్ పిటిషన్ కూడా వేశారు. అయితే అన్ని కూడా తిరస్కరణకు గురయ్యాయి.

**లష్కరే, హర్కతుల్‌తో లింకులు**

రాణాకు నిషేధిత లష్కరే తోయిబా, హర్కతుల్ జిహాదీ ఇస్లామీ నేత అయిన డేవిడ్ కోల్‌మెన్ హెడ్లీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. లష్కరే, హర్కతుల్ సంస్థలను భారతదేశం ఉగ్రవాద సంస్థలుగా నిర్థారించింది. ముంబై ఉగ్రవాద దాడులలో మొత్తం 166 మంది దుర్మరణం చెందారు. వీరిలో అమెరికా, బ్రిటన్ , ఇజ్రాయెల్ జాతీయులు కూడా ఉన్నారు.

అప్పట్లో ఈ ఉగ్రదాడి భయానక ఘటనగా మారింది. 10 మంది పాకిస్థానీ జాతీయులతో కూడిన ఉగ్రవాదుల బృందం జనవాసాలను టార్గెట్ చేసుకుని దాడులకు దిగింది.

ఇందులో రాణా కూడా ఉన్నారు. రాణా పాకిస్థానీ జాతీయుడు అని భారత దర్యాప్తు సంస్థలు తెలిపాయి. అయితే ఇప్పుడు రాణా తరలింపు నేపథ్యంలో పాకిస్థాన్ స్పందించింది. రాణాతో తమకు సంబంధం లేదని, అంతకు ముందెప్పుడో ఆయన పౌరుడు కావచ్చు. అయితే ఆయన కెనడాకు వెళ్లాడు.

తిరిగి పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోలేదు. ఇక పాకిస్థానీ పాస్‌పోర్టు ఆయనకు ఉందనే విషయంపై స్పందిస్తూ ఇది అధికారిక పాస్‌పోర్టు కాదని, ఇక దీనిపై మాట్లాడేందుకు ఏమీ లేదని పాక్ విదేశాంగశాఖ గురువారం అధికారిక ప్రకటన వెలువరించింది. అయితే రాణా గతంలో పాకిస్థాన్ సైన్యం వైద్య విభాగంలో పనిచేశాడు. 1990లో గుట్టుచప్పుడు కాకుండా కెనడాకు తరలివెళ్లాడు. అక్కడ సొంతంగా కన్సల్టెన్సీ సంస్థను ఏర్పాటు చేసుకున్నాడు. తరువాత అమెరికాలోని చికాగోకు వెళ్లి తమ కార్యకలాపాలు సాగించారని నిర్థారణ అయింది. వీసా కన్సల్టెన్సీ సంస్థ ద్వారానే రాణా అప్పట్లో కీలక ఉగ్రవాది రాణా భారత్‌లో ఉగ్రదాడులు నిర్వహించుకునేందుకు వెన్నుదన్నుగా నిలిచాడు. భారత్‌లో పలు చోట్ల తమ దాడులకు రాణా మారువేషాలలో భారత్‌లో పర్యటించారు. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్, ఆగ్రా, ఢిల్లీ, కొచ్చి , అహ్మదాబాద్, ముంబైలలో పర్యటించి దాడికి అనువైన కేంద్రంగా వాణిజ్య రాజధాని ముంబైని ఎంచుకున్నట్లు దర్యాప్తు సంస్థలు నిర్థారించాయి.

భార్య సమ్రాజ్ రాణా అక్తర్‌తో కలిసి 2008లోనే ఆయన భారత్‌లో పర్యటించినట్లు వెల్లడైంది. ఈ క్రమంలోనే అతి తెలివిగా తన దాడులకు వ్యూహరచన చేసుకున్నాడు. ఈ పనిలో ఆయనకు పాకిస్థాన్ తోడ్పాటు అందించింది. ఇక రాణా విచారణ ఎక్కడ జరుగుతుందనేది స్పష్టం కాలేదు.

ఎన్ఐఎ కోర్టు పరిధిలోనే జరుగుతుందని భావించారు. కానీ ప్రత్యేక సెల్ ఏర్పాటు కానుందనే వార్తలు వెలువడ్డాయి. రాణా సంబంధిత పాస్‌పోర్టులు ఇతర కీలక పత్రాల సమగ్ర పరిశీలన జరుగుతుంది. ఇక విచారణ తరువాత ప్రత్యేకించి పాకిస్తాన్ నుంచి అందిన సాయం విషయంపై ఆరా తీస్తారు.

రాణా పాకిస్థాన్‌లోని పంజాబ్‌లోని చిచావత్నిలో 1961 జనవరిలో జన్మించారు, వృత్తిరీత్యా వైద్యుడు. కెనడా పౌరసత్వం కూడా పొందాడు. తరువాత ఎక్కువగా చికాగోలో నివసించేవాడు.

# యంగ్ ఇండియా నా బ్రాండ్ : రేవంత్ రెడ్డి

తెలంగాణలో క్రియేట్ చేసినట్ట సీఎం తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని గుర్తు చేశారు. ఆనాడు పండిట్ జవహర్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారు.. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని సీఎం గుర్తు చేశారు.

**తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్..**

దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని సీఎం అన్నారు. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అన్నారు. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆనంద్ మహీంద్రాను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని చెప్పారు. ఈ రోజు యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు.

**ప్రీ స్కూల్ విధానం అమలు..**

ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి ప్రీస్కూల్ విధానా న్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

**సైనిక్ స్కూల్‌కు దీటుగా పోలీస్ స్కూల్..**

సైనిక్ స్కూల్ కు దీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దుతామని సీఎం అన్నారు. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. పోలీస్ స్కూల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అన్నారు.

సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్ కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలన్నారు.

ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైందన్నారు.

# సాధికార కమిటీకి సర్కార్ నివేదిక

**హైదరాబాద్/గచ్చిబౌలి :** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సా ధికారిక కమిటీ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టింది. నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం లో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి సీఎస్ శాంతికుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరపున కమిటీసభ్యులతో దాదాపు 3 గంటలపాటు చర్చించారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీకి నివేదిక సమర్పించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది.ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకున్న అనంతరం ఎంసీహెచ్‌ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి వివరాలు సేకరించింది. తాజ్‌కృష్ణ హోటల్‌లో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. అలాగే బిజెపి ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందన్‌రావు కూడా ఈ కమిటీని కలిసి తమ నివేదకను అందించారు. హెచ్‌సీయూ పాలకవర్గం భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీజీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందచేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించను న్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను అధ్యయనం చేసి ఆ కమిటీ సుప్రీంకోర్టుకు నివేదిక అందచేయనుంది.

**కంచ గచ్చిబౌలి భూములలో పర్యటన**

కంచ గచ్చిబౌలి భూములను గురువారం సాధికార కమిటీ పరిశీలించింది. కమిటీ చైర్మన్ సిద్ధాంత్ దాస్‌తో సహ ముగ్గురు ప్రతినిధులతో కూడిన బృందం ఉదయం 10 గంటల నుండి కంచ గచ్చిబౌలి భూముల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితులను ఆరాతీశారు. మాదాపూర్ డిసిపి వినీత్ బృందంతో పాటుగా బందోబస్తు నిర్వహించారు. అనంతరం సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి కూడా అక్కడకి చేరుకొని పరిస్థితులను సమీక్షించారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, అటవిశాఖ అధికారులు, సిబ్బంది బృందంతో పాటు యూనివర్సిటీ భూముల వివరాలను అందించారు. అక్కడే ఉన్న విద్యార్థులు ఎంపవర్ బృందంతో మాట్లాడే ప్రయత్నం చేసిన అధికారులు వారిని అడ్డుకున్నారు.

హెచ్‌సియూ విద్యార్థులలో కొంతమందిని జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో కలిసే అవకాశం కల్పించడంతో ఐదుగురు విద్యార్థి సంఘాల నాయకులు బయలుదేరి వెళ్లారు. అంతకుముందు వర్సిటీ భూములపై జరుగుతున్న వివాదం, విద్యార్థులు, ప్రతిపక్షాలు చేస్తున్న అభ్యంతరాలతోపాటు మరింత లోతుగా అధ్యయనం చేసి పూర్తి సమాచారాన్ని సేకరించి నివేదికను అందించేందుకు ఎంపవర్ కమిటీ సిద్ధమైంది.

# స్లాట్ బుకింగ్ గ్రాండ్ సక్సెస్

అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం తొలిరోజు గురువారం నాడు 626 మంది స్లాట్ బుకింగ్ చేసుకున్నారని ఆయన తెలిపారు.

**సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా**

రిజిస్ట్రేషన్‌ల కోసం వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చోనే పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు. త్వరలో క్యూలైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయని, దళారులు ప్రమేయం కూడా ఉండబోదన్నారు.

ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 10 నుంచి 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ పూర్తి అవుతుం డడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్ registration.telangana.gov.in స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆ రోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతా యని ఆయన అన్నారు. స్లాట్ బుకింగ్ ద్వారా అపాయిమెంట్ తేదీ, సమయాన్ని కూడా ముందే తెలుసుకోవచ్చన్నారు.

నిర్దేశిత తేదీ, సమయంలో ఎటువంటి హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ పని పూర్తి చేసుకోవచ్చన్నారు. స్లాట్ బుకింగ్ వల్ల కొనుగోలుదారులు, అమ్మకం దారులు, సాక్షులు తగిన సమయంలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు చేరుకోవడానికి వీలు కలుగుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. పారదర్శకతతో మధ్యవర్తుల ప్రభావానికి తెరపడనుందని మంత్రి పేర్కొన్నారు.

**స్లాట్ బుకింగ్ విధానం అద్భుతంగా ఉంది**

**గట్టు శ్రీనివాస్, రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వ్యక్తి**

స్లాట్ బుకింగ్ విధానం అద్భుతంగా ఉందని రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన గట్టు శ్రీనివాస్ (మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్) పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓ ఆస్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకున్నానని ఆయన తెలిపారు.

ఈ నూతన విధానం ద్వారా క్రయ, విక్రయదారులకు చాలా సౌకర్యంగా ఉందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని నిర్ణీత సమయానికి వెళ్లాలని, మొదటిరోజే కేవలం 20 నుంచి 30 నిమిషాల వ్యవధిలో ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని ఆయన తెలిపారు. తామే రిజిస్ట్రేషన్ మాడ్యూల్లో డాక్యుమెంట్‌లను అప్‌లోడ్ చేశామని అన్నీ ఆన్‌లైన్‌లో జరిగినందున ఎక్కడా ఇబ్బంది పడలేదని, తమకు సమయం ఆదా అయిందని, ఎక్కడా అసౌకర్యం లేదని, రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది చాలా సేవాభావంతో సహకరించారని ఆయన తెలిపారు. ఈ కొత్త స్లాట్ బుకింగ్ విధానం చాలా బాగుందని, అధికారులపై ఒత్తిడి కనిపించలేదని, ఎటువంటి అదనపు ఖర్చులు లేకుండా సులభంగా సాగిందని శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

**కొత్త విధానం బాగుంది**

**ఘన శ్యామ్ పటేల్, (శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్)**

కొత్త విధానం బాగుందని ఘన శ్యామ్ పటేల్, (శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్)కు వచ్చిన వ్యక్తి కితాబునిచ్చారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తొలిరోజున కొంత సమయం తీసుకున్నా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాఫీగా సాగిందని ఆయన తెలిపారు. గురువారం తన ఫ్లాట్‌ను మరొకరికి రిజిస్ట్రేషన్ చేయించానని, మొత్తం ప్రక్రియ చాలా వెసులుబాటుగా, సమయం ఆదా చేసేవిధంగా ఉందని ఆయన ప్రశంసించారు.

తనను నిర్దిష్ట సమయానికి పిలిచిన ప్పటికీ కొన్ని డాక్యుమెంట్ల సమర్పణ సక్రమంగా లేకపోవడంతో సుమారు గంటకుపైగా ఆలస్యం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విషయంలో రిజిస్ట్రార్ కార్యాలయం తరపున ఎటువంటి జాప్యం లేదన్నారు. క్రయ, విక్రయదారులు పూర్తి అవగాహన పెంచుకుంటే కేవలం అరగంటలోగానే పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యాలయంలో ఎటువంటి అవినీతి, రద్దీ లేకుండా సాగిన ఈ ప్రక్రియను ఇలాగే కొనసాగించాలని ఆయన సూచించారు. దీనివలన ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయ న్నారు. ముఖ్యంగా కార్యాలయ సిబ్బంది నుంచి సహకారం, మార్గదర్శకత్వం లభించాయని ఆయన తెలిపారు. అందువలన తాము ఎక్కడా ఇబ్బంది పడలేదని ఘనశ్యామ్ పటేల్ చెప్పారు.

**అప్పుడు 3 గంటలు ఇప్పుడు అరగంట లోపే రిజిస్ట్రేషన్**

సి.స్వాతి, (వల్లభ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు) వచ్చిన మహిళ

గతంలో 3 గంటలు పడితే ఇప్పుడు అరగంట లోపే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందని సి.స్వాతి (వల్లభ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు)కు వచ్చిన మహిళ పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ విధానంలో మార్టిగేజ్ ( తనఖా) రిజిస్ట్రేషన్ చాలా సులువుగా సాగిందన్నారు.

ఆస్తి మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చామని 20 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకొని బయటకు వచ్చామని ఆమె తెలిపారు. మూడు నెలల క్రితం ఇదే ఆఫీసులో రిజిస్ట్రేషన్‌కు వస్తే సుమారుగా 2 నుంచి 3 గంటల సమయం పట్టిందని ఆమె తెలిపారు. ఈ స్లాట్ బుకింగ్ తో సమయం ఆదా అవుతుందని అనుకున్న సమయానికి పనిపూర్తి అయ్యిందని ఆమె పేర్కొన్నారు.

## పిడుగు పాటుకు ఒక విద్యార్థి మృతి మరో విద్యార్థి గాయాలు





పిడుగుపాడు గురై అక్కడికక్కడే చనిపోయిన సంతోష్ కుమార్

పిడుగుపాటుకు ఒక విద్యార్థి మృతి చెందిన ఘటన సదాశివపేట లోని సిద్దాపూర్ లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా కొండాపుర్ మండలం గంగారం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఐటిఐ కళాశాలకు వెళ్లి తిరిగి వస్తుండగా వర్షం పడుతుండడంతో వెంటనే అక్కడ సిద్దాపూర్ పక్కన ఉన్నటువంటి చెరువు కట్ట పైన ఉన్న వేపచెట్టు కిందికి వెళ్లగా సడనుగా పిడుగు పడడంతో అక్కడ ఉన్న జె. సంతోష్ కుమార్ మరియు జే అన్వేష్ పిడుగుపాటుకు గురయ్యారు. ఇంకో విద్యార్థి కార్తీక్ పక్కన ఉన్న చెట్టు కింద ఉండడంతో అతనికి ఏమి కాలేదు అందులో వెంటనే సంతోష్ పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతిచెందగా ఈ ఘటనలో పక్కనే ఉన్న అతను తమ్ముడు జె. అన్వేష్ కి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సంతోష్ కి అంబులెన్స్ సిబ్బంది సిపిఆర్ కూడా చేసిన ప్రాణాలు బతికించలేకపోయారు. ఈ సంఘటన జరిగిన వెంటనే కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన అంబులెన్స్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వారిద్దరిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా సంతోష అప్పటికే మృతి చెందారని డాక్టర్లు తెలిపారు. జే అన్వేష్ తీవ్ర గాయాలు అవడంతో అతన్ని ఐసియులో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు జాయిన్ చేశారు. జే సంతోష్ కుమార్ మృతిచెందరంతో గంగారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం.. బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదు: కెటిఆర్

సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు..కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా..? అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా..? అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని దుయ్యబట్టారు.

**బోడ బాజీ అమ్మకి నా వందనం : కెటిఆర్ బావోద్వేగం**

ఓ గిరిజన వృద్ధురాలు.. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకోవడం పట్ల కెటిఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. తనకు వచ్చిన రూ. 2 వేల పెన్షన్‌లో నుంచి రూ. వెయ్యి తన పెద్ద కొడుకు కెసిఆర్‌కు ఇవ్వాలని మాజీ ఎంపీ మాలోత్ కవితకు అందజేశారని చేశారని..ఇంత ఆప్యాయత, ప్రేమ తెలంగాణల కేవలం కెసిఆర్‌కే సొంతం అని ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. కెసిఆర్ ఒక రాజకీయ నాయకుడు కాదు%౫%ఎంతో మందికి పెద్ద కొడుకు అని, తమ పార్టీని నడిపించే నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ కోసం తన జీవితాన్ని ధారపోసిన దార్శనీకుడు అని వ్యాఖ్యానించారు. ఎన్ని ఢిల్లీ పార్టీలు ఉన్నా తెలంగాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్ అని చెప్పారు. మాది పేగు బంధం బోడ బాజీ అమ్మకి నా వందనం అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

## అణు ఒప్పందంపై ఇరాన్ అంగీకరించకపోతే.. సైనికచర్య తప్పదు: ట్రంప్

అణు కార్యక్రమంపై చర్చలలో పాల్గొని ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడంలో విఫలమైతే ఇరాన్ పై కచ్చితంగా సైనిక చర్య జరిగి తీరుతుందని అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇక ఎక్కువ సమయంలేదని ఆయన ఇరాన్ కు మరో సారి సూచించారు.ఇరాన్ పై సైనిక చర్యకు దిగే అవకాశాలను ప్రశ్నించగా, అవసరమైతే కచ్చితంగా సైన్యం రంగంలోకి దిగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. అవసరమైతే సైనిక చర్యకు సైన్యం సర్వ సన్నద్ధంగా ఉంది. ఇజ్రాయిల్ కూడా స్పష్టంగా దీనిలో పాల్గొంటుంది అని ఆయన స్పష్టం చేశారు.

# గ్రామ గ్రామానికి విత్తనం

ప్రారంభించనున్నట్లు తెలిపారు. గు రువారం సచివాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ ఫెసర్ అల్దాస్ జానయ్య, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి తదికారులతో మంత్రి సమీక్ష స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గ్రామ గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం అనే కా ర్యక్రమానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని, జూన్ మొదటి వారంలో సిఎం రేవంత్ రెడ్డి చేతు ల మీదుగా జయశంకర్ వ్యవసాయ వర్సిటీ సహకారంతో సుమారు 40వేల మంది రైతులకు 2,500 నుండి 3,000 క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి వివరించారు. గత కొన్నేండ్లుగా వ్యవసాయ విశ్వవిద్యాల యం శాస్త్రవేత్తలు అనేక రకాల కొత్త వంగడాలను అభివృద్ధి పరిచారని, వాటిలో ప్రాముఖ్యం పొంది న విత్తనాలను రైతాంగానికి అందించడం ద్వారా రైతులు నాణ్యమైన విత్తనాలను వారి స్థాయిలోనే ఉత్పత్తి చేసుకొనే విధంగా ప్రోత్సహించవచ్చునని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉత్పత్తి చేసి, అన్ని రకాల నాణ్యతా పరీక్షలు నిర్వహించిన విత్తనాన్ని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12వేల గ్రామాలలోని ప్రతి గ్రామం నుంచి మూడు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన అభ్యుదయ రైతులకు జూన్ మొదటి వారంలో ఈ పథక కింద పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ పథకంలో సుమారు మూడు వేల క్వింటాళ్ళ వరకు వరి, కంది, పెసర, మినుము, జొన్న వంటి ఐదు ప్రధాన పంటల విత్తనాన్ని దాదాపు నలబై వేల మంది రైతులకు అందజేస్తామని మంత్రి తుమ్మల వెల్లడిం చారు. ఈ పథకం ద్వారా నాణ్యమైన విత్తనం పొందిన రైతులు తిరిగి ఆయా పంటలలో పండిన విత్తన పంటను ఆయా గ్రామాలలో తమతోటి రైతాంగానికి తక్కువ ధరకు అందజేయటం ద్వారా వచ్చే మూడేండ్లలో గ్రామంలోని రైతులందరికి నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతాంగం నకిలీ విత్తనాల మోసాల బారినుంచి రక్షించబడడమే కాకుండా నాణ్యమైన విత్తనం ద్వారా దిగుబడి అదనంగా పెరిగే అవకాశాలున్నాయన్నారు. దీంతో పాటు రైతు నికరాదాయం కూడా పెరుగుతుందని మంత్రి తుమ్మల వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి, వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, విత్తన డైరెక్టర్ డాక్టర్ నగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా రైతులకు న్యాయం చేయాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**కందుకూరు, యాచారం కార్యదర్శులతో సమావేశం**



**యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 10):.** సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ఎంబి భవన్ లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఫార్మా రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిజి నరసింహారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య, యాచారం, కందుకూర్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, ఆలంపల్లి నరసింహ, బుట్టి బాలరాజు, తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భూమి కోల్పోయిన రైతుకు ఎకరాకు 121 గజాల స్థలం వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. కోర్ట్ ఆర్డర్ లో ఉన్న రైతులను నిషేధిత జాబితా నుండి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుకు వచ్చే బెనిఫిట్స్ అన్ని అందించాలన్నారు. అర్హులైన అసైన్మెంట్ పట్టదారులకు నష్టపరిహారం చెల్లించాలి. భూములు కోల్పోయిన రైతు కుటుంబాలలో ఇంట్లో ఒక్కరికైనా ఉద్యోగం ఇవ్వాలని కోరారు. పి ఓ టి కింద పెండింగ్ లో పెట్టిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఫార్మా రైతులకు న్యాయం జరిగే వరకూ సిపిఎం రాష్ట్ర కమిటీ అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన మహిళ

**వివరాలు తెలిస్తే ఆదిభట్ల పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వండి.**

**ఆదిభట్ల ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి**



**ఆదిభట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 10:**ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ (మానసిక వికలాంగురాలు) తప్పిపోయిన సంఘటన నాదర్గుల్ లో చోటుచేసుకుంది. ఆదిభట్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోచల్ల సౌందర్య తండ్రి మైసయ్య, వయస్సు 24 మానసిక వికలాంగురాలు నాదర్గుల్ గ్రామంలోని తన సోదరి ఇంటి నుండి గురువారం మధ్యాహ్నం 12.00 గంటలకు ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లింది. ఎక్కడ వెతికినా ఫలితం లేకపోయింది ఆమె పసుపు రంగు పంజాబీ డ్రెస్, ఆకుపచ్చ ప్యాంటు ధరించిందని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి సంబంధిత ప్రాంతాల్లో పైన తెలిపిన ఆనవాళ్ళతో మహిళ ఆచూకీ తెలిస్తే దయచేసి పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 10**స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సం॥ర చైత్ర మాస శు॥ పౌర్ణమి శనివారము తేది 12-04-2025 రోజున సా॥ గం॥ 4-00 లకు శుభ సుముహూర్తమున
శ్రీ హనుమంతుని జయంతి జరుపుటకు చింతపల్లి హైందవ సోదరులు, గ్రామ పెద్దలు నిశ్చయించారు. హిందూ బంధువుల సమూహంతో చింతపల్లి చౌరస్తాలో గురువారం హనుమాన్ జయంతి, విజయయాత్ర కరపత్రం విడుదల చేశారు. గ్రామ ప్రజలు సకాలంలో విచ్చేసి, స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులు పొందగలరని తెలియజేశారు. అదేవిధంగా శివాలయ ప్రాంగణం నుండి హనుమాన్ శోభాయాత్ర సాయిబాబా దేవాలయము వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరు శోభయాత్రలో పాల్గొనాలని,
విశ్వహిందూ పరిషత్ చింతపల్లి శాఖ, చింతపల్లి బజరంగ్ దళ్, హనుమాన్ యూత్ అసోసియేషన్ హైందవ కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమరాజు ప్రదీప్, నాళ్ళ శివకుమార్ ,బొడ్డు మహేష్ గౌడ్, కుకుడపు రామకృష్ణ, ఎండి. జహంగీర్, గజ్జ అభినవ్ గౌడ్, గూడెల్లి కోటేష్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, గజ్జల మల్లారెడ్డి, సబ్బని శ్రీనివాస్, కందుకూరు గిరి, బోడ వెంకటయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుని గుడి తండాలో పోషణ్ పఖ్వాడా కార్యక్రమం



**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 10):**కేశంపేట్ మండల పరిధిలోని దేవుని గుడి తండాలో ఐ సి డి సి సూపర్వైజర్ దివ్య సింగ్ ఆధ్వర్యంలోపోషణ్ పఖ్వాడా కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. భారతదేశం అంతట మహిళలు మరియు పిల్లల ఆరోగ్యం మరియు శ్రేయస్సును మెరుగుపరచడం పోషణ్ పక్వాడ ఉద్దేశమని అన్నారు. పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం కాబట్టి పోషన్ పక్వాడ మొదటి 1000 రోజుల పై దృష్టి పెడుతున్నామని అన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 22 వరకు ఏడవ ఎడిషన్ ప్రారంభించారు అందులో భాగంగా గురువారం దేవుని గుడి తండా లో నిర్వహించామని ఐసిడిసి సూపర్వైజర్ దివ్య సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవుని గుడి తండా అంగన్వాడీ టీచర్స్ వినోద, నిర్మల, జయమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట్ రైతు వేదికలో పారిశుధ్యం నీటి సరఫరా పై సమీక్ష





**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 10):** కేశంపేట మండలంలో ని గ్రామాల, గ్రామపంచాయతీ సిబ్బంది తో వారాంతరపు సమీక్ష యం పీ డి ఓ రవిచంద్ర కుమార్ రెడ్డి అధికారి కిష్టయ్య ఆద్వర్యం గురువారం కేశంపేట రైతు వేదిక లో సమావేశం, ఏర్పాటు చేసి పారిశుధ్యం మంచినీటి సరఫరా పై సమీక్ష నిర్వహించారు . మండలంలోని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.
పారిశుద్ధ్యము మరియు మ%శీ%చి నీటి సరఫరా నిర్వహణ పై గ్రామపంచాయతీ సిబ్బందికి క్లుప్తంగా వివరించి , సిబ్బందికి వారి యొక్క విధుల పై అవగాహన కల్పించారు. మరియు తదుపరి పంచాయతీ కార్యదర్శిలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లు మరియు రాజీవ్ యువ వికాసం గురించి తెలపడం జరిగింది అని యంపీడి ఓ రవిచంద్ర కుమార్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిష్టయ్య, తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# కోటగట్టులో ఘనంగా సీతా రామచంద్రస్వామి రథోత్సవం

**-దేవాలయ కమిటీ చైర్మన్ కాయితి వెంకట్ రెడ్డి**

**-భక్తిశ్రద్ధలతో పూజలు, అభిషేకాలు , అర్చనలు**

**-రథోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ అభినందనలు**

**-ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి**

**-వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం**

**-అర్చకుడు శ్రీధర్ పంతులు వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు**



**యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 10):.** మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో శ్రీశ్రీ కోటగట్టు సీతారామచంద్రస్వామి రథోత్సవం వైభవంగా దేవాలయ కమిటీ చైర్మన్ కాయితి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారామచంద్రస్వామి ఉత్సవాలను, తిలకించేందుకు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అర్చకులు శ్రీధర్ పంతులు ఆధ్వర్యంలో వేదమంత్రాలతో స్వామి వారికి, భక్తి శ్రద్ధలతో, పూజలు అభిషేకాలు అర్చనలు కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి కట్నాలు కానుకలు సమర్పించుకున్నారు. ప్రజలు, రైతులు సుఖశాంతులతో, పాడిపంటలకు హార్దికంగా ఈ సంవత్సరం బాగుండాలని సీతమ్మ రామున్ని కోరుకున్నారు. తమ కోర్కెలు తీర్చాలని స్వామివారిని భక్తులు దర్శించుకుని మొక్కుకున్నారు. తమ కష్టాలను తీర్చిన స్వామివారిని దర్శించుకున్నారు. వేలాదిమంది ఈ రథోత్సవంలో పాల్గొన్నారు. వ్యాపార వృత్తిలో మౌనిక వస్త్రాలయం జగదీష్, నితిన్ వస్త్రాలయం రామకృష్ణ స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఇటికాల సుజాత వెంకటరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిత రంగారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, కొండ మధుకర్ రెడ్డి, కాయితి శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల చంద్రయ్య, ఇటికాల లక్ష్మారెడ్డి, లిక్కి గోవర్ధన్ రెడ్డి, లిక్కి సుధాకర్ రెడ్డి, పెండ్యాల యాదగిరి, కాకులారం జగన్, కాకులారం దాసు, ఎమ్మె భాష, సూరం భాస్కర్ రెడ్డి, సూరం



పురుషోత్తం రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, మాదరగొని సుధాకర్, గండికోట వెంకటేష్, గౌరోజ్ శ్రీనివాస్ చారి,, సెక్రటరీ రవికుమార్ రెడ్డి, పెండ్యాల లచ్చుల్, బ్రహ్మచారి, కాసం మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

**డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి**



జహీరాబాద్, సూర్య టుడే న్యూస్ ఏప్రిల్ 10:రాజ్యాంగ పరిర క్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి అన్నారు.జైబాపు, జైభీం, జైసంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు జహీరాబాద్ మండలం చిరాగ్ పల్లీ, బూర్దిపాడ్ గ్రామాల్లో పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలు రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే విధంగా ఉన్నాయన్నారు.అనంతరం జహీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు.కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించేందుకు రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు.ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్ మహ్మద్.ముబీన్,జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ వైస్ చైర్మన్ భీమయ్య,మాజీ సర్పంచ్ లు నర్సింహ్మారెడ్డి,జగన్మోహన్,మాజీ కౌన్సిలర్ శేఖర్,మాజీ ఎం.పి.టి.సి లు హన్మంత్ రెడ్డి,నాగి శెట్టి,అశ్విన్ పాటిల్,నాథా నేయల్,మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ అక్బర్,ఇమామ్ పటేల్,సునీల్ కుమార్,దిలీప్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు,ఆయా గ్రామస్తులు,యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాలిబన్ల మరో వికృత చర్య.. కేశాలు అందంగా అలంకరించుకున్నా జైలుకే!

**ప్రత్యేక నియమావళిని విడుదల చేసిన 'సదాచార, దురాచార నిరోధ మంత్రిత్వశాఖ'**

**కేశాలను అందంగా కట్ చేసుకున్న పురుషులు, క్షురకులు కూడా అరెస్ట్**

**పర్యవేక్షణకు 3,300 మంది ఇన్‌స్పెక్టర్లు**

ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్లు ఇప్పుడు పురుషులపైనా కత్తిగట్టారు. ఆధునిక పోకడలు పోయి జుత్తును అందంగా కత్తిరించుకుంటే ఇక ఊచలు లెక్కపెట్టుకోవాల్సిందే. జుత్తును అందంగా కత్తిరించుకున్న పురుషులతో పాటు, వారికి క్షవరం చేసిన క్షురకులను కూడా అరెస్ట్ చేస్తున్నారని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది.
కట్టుబాట్ల పేరుతో ఇప్పటి వరకు మహిళలపై అనేక ఆంక్షలు విధించిన తాలిబన్లు ఇప్పుడు పురుషులపైనా పడ్డారని ఐక్యరాజ్య సమితి ఆవేదన వ్యక్తం చేసింది. తాలిబన్ ప్రభుత్వంలోని 'సదాచార, దురాచార నిరోధ మంత్రిత్వశాఖ' చర్యల వల్ల కులవృత్తుల వారు కూడా నష్టపోతున్నారని తెలిపింది. బస్సులు, రైళ్లలో ప్రయాణించేటప్పుడు ఎలా ప్రవర్తించాలి, క్షవరం, సంగీతం, పండుగ రోజుల్లో సందడిపై గతేడాది ఆగస్టులో ఈ శాఖ ప్రత్యేక నియమావళి విడుదల చేసింది.
దీని ప్రకారం.. మహిళలు బహిరంగ ప్రదేశాల్లో ముఖం చూపకూడదు. బహిరంగంగా మాట్లాడకూడదు. దీనిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం 3,300 మంది ఇన్‌స్పెక్టర్లను నియమించింది. అరెస్ట్ అయిన వారిలో ఎక్కువమంది గడ్డాన్ని నిర్దిష్ట రీతిలో కత్తిరించుకోని, క్షవరం చేయించుకోని పురుషులు, వారి క్షురకులే ఉండటం గమనార్హం. అంతేకాదు, రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా నమాజు చేయని వారిని కూడా అరెస్ట్ చేశారు. కాగా, మహిళలను విద్య, ఉద్యోగాలకు దూరం చేయడంతో ఆఫ్ఘనిస్థాన్ ఏడాదికి 140 కోట్ల డాలర్లు నష్టపోతున్నట్టు ఐక్యరాజ్య సమితి తెలిపింది.

# మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభించిన ముఖ్యమంత్రి





దేశంలో ఎక్కడ లేని విధంగా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను మనరాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఏర్పాటు చేయడం జరిగిందని గౌరవ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్బంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామన్నారు. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారు. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని, ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని తెలిపారు. ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారు. హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్ ను గుర్తుంచుకుంటారని అన్నారు. అలాగే ఇవాళ మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ మా మొదటి ప్రాధాన్యత అని అన్నారు. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి, ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్ గా నియమించడం జరిగిందని తెలిపారు. ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉంది.



దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామనీ తెలిపారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని, ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, సైనిక్ స్కూల్ కు ధీటుగా పోలీస్ స్కూల్ ను తీర్చి దిద్దాలని, అందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. పోలీస్ స్కూల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని, సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్ కు ఆర్థిక సాయం అందించాలి, పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని, ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ లో స్టాఫ్ రూమ్స్, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, ఫుట్ బాల్ గ్రౌండ్ ను సందర్శించి చిన్నారులతో సరదాగా కాసేపు ఫుట్ బాల్ ఆడారు.

ఐ.టి. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పోలీస్ డిపార్ట్మెంట్ నిర్వహణలో భాగంగా దేశ ప్రజలకు భద్రత కల్పిస్తూ, భద్రతను కాపాడే అంశంలో ప్రాణాలకు తెగించి వీధి నిర్వహణలో పూర్తి స్థాయిలో పని చేస్తున్న సిబ్బంది అందరికీ అండగా ఉండాలని, వారి పిల్లలకు అంతర్జాతీయ విద్యాప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఈ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, దయానంద్, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, డిజిపి జితేందర్, శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, అనిల్ రెడ్డి, యంగ్ ఇండియా స్కూల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సి.వి.ఆనంద్, ఉన్నతాధికారులు, యంగ్ ఇండియా స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ఐసిడిఎస్ లక్ష్యం





**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 10**చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పోషకాహారం లోపాన్ని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారేలా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం(పోషణ పక్వాడీ) నిర్వహిస్తోంది. పోషక విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభించే పోషణ పక్షం%-%2025 (పోషణ పక్వాడీ) కార్యక్రమం ఈనెల 22వ తేదీ వరకు కొనసాగనుంది. పోషణ పక్షం కొనసాగుతున్న నేపథ్యంలో చింతపల్లి మండలం సాకలిశేరి పల్లి అంగన్వాడి కేంద్రంలో గురువారం గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాహారం పై సూపర్వైజర్ సుగుణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ... తల్లులు, పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ఈ కార్యక్రమం కొనసాగనుందన్నారు. చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణీలను పోషకాహారం లోపం నుంచి విముక్తులను చేసేందుకు ఈ పోషణ పక్వాడీ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.

పోషణపక్షం కార్యక్రమాలు ఇలా..

గర్భిణుల బరువు చూడడం, వారి సంరక్షణపై భర్తలకు అవగాహన కల్పించడం, రెండేళ్ల కంటే తక్కువగా వయస్సు ఉన్న పిల్లలకు పెరుగుదలను పర్యవేక్షించడం.

ప్రత్యేక గృహ సందర్శన ద్వారా తల్లిపాల అవశ్యకతపై అవగాహన కల్పించడం, వ్యాధి నిరోధక షెడ్యూల్ తనిఖీ చేయడం.

మొదటి వెయ్యి రోజుల్లో పోషకాహారం ప్రాముఖ్యత, గర్భిణులు, పాలిచ్చే తల్లులతో పాటు సంరక్షులకు సమావేశాలు నిర్వహించడం.

వ్యక్తిగత పరిశుభ్రత, మరుగుదొడ్డి ఉపయోగం, సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవడం, సురక్షితమైన నీటిని తాగడంపై అవగాహన కల్పించడం. రక్త పరీక్ష శిబిరాలు నిర్వహించడం.

ఆహార పదార్థాలు, చిరుధాన్యాల ఉపయోగంలో భాగంగా వంటకాల ప్రదర్శన.

లబ్ధిదారుల మాడ్యూల్‌ను పరిచయం చేసేందుకు గర్భిణులు, బాలింతలు, కౌమర బాలికలకు సంరక్షులతో సమావేశాలు నిర్వహించడం.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకలి పరీక్షలు, ప్రొటోకాల్‌పై అవగాహన కల్పించడం.

వ్యాయం ప్రాముఖ్యతను వివరించడం.

పోషకాహారంపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ.

చిన్నారులు, మహిళల్లో పౌష్టికాహార లోపం నిర్మూలనే ప్రధాన లక్ష్యం. పోషకాహారంపై పిల్లల తల్లి దండ్రులకు అవగాహన కల్పిస్తాం. స్కూల్ పిల్లలకు క్విజ్ పోటీలు కూడా నిర్వహిస్తున్నాం. అన్ని వర్గాల ప్రజలకు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ షమీం, ఆయా యాదమ్మ, తల్లులు, పిల్లలు కార్యక్రమంలో ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఎర్రబోతు సుబ్రహ్మణ్యంకు రాష్ట్ర ప్రభుత్వ అండ

### నాలుగు లక్షల 50 వేలు సహాయనిది అందిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్



**చిట్టమూరు** : మండల పరిధిలోని బిజెకె పాలెం గ్రామం నందు గుండె జబ్బుతో బాధపడుతున్న యర్రబోతు రామూర్తికి ముఖ్యమంత్రి సహాయనిధి(ఎల్ఓసి ) కింద మంజూరు అయిన 4 లక్షల 50 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకుగురువారం డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలోనే సీఎం సహాయనిధి కింద మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో మందికి అందించారని. ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు దాదాపుగా 66 మందికి సుమారుగా 80 లక్షల 10 వేల రూపాయలు సీఎం సహాయనిది కింద అందించామని. నియోజకవర్గంలో ఎవరైనా పేదవారు అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ బిల్లులను తీసుకొస్తే సీఎం సహాయనిది కింద ఆర్థిక సహాయం అందిస్తా మని అన్నారు. పేదలు ఈ అవకాశాని ఉపయోగించుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నో పథకాలను పేదలకు అందిస్తున్న నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు కి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## గోవింద నామంలోసాయినాధుని దర్శనం..

**(పొదలకూరు –** : పొదలకూరు పట్టణంలోని షిరిడి సాయి మందిరంలో గురువారం గోవింద నామంలో సాయినాధుడు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసరావు స్వామి సాయినాధుని వేదికపై గోవింద నామంలో సాయినాధుని చిత్రాలు ఉంచి ప్రత్యేకంగా అలంకరించారు. పుష్పాలు, పత్రాలు, పండ్లతో అలంకరణను తీర్చిదిద్దారు. ఈ అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## ఫైలేరియా వ్యాధిగ్రస్తులకుఎం ఎం డి పి కిట్స్ పంపిణీ

**చేజర్ల** : చేజర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి షేక్ మెహతాబ్ ఆధ్వర్యంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఎం ఎం డి పి కిట్స్ అందజేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ, ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ వలన వ్యాపిస్తుందని దోమలు కుట్టకుండా మరియు వాటిని పుట్టకుండా చూడాలన్నారు. ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ఎంఎండిపి కిట్లు ఉపయోగించి శరీరంలోని వ్యాధి సోకిన ప్రాంతాలను శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలని తెలియజేశారు.

## ఎడిటోరియల్

# మార్కెట్లపై ట్రంప్ పంజా

వరుసగా మూడు రోజులు పతనానికి గురైన స్టాక్ మార్కెట్లు మళ్లీ కాస్త పుంజుకోవడం ఆశావహ పరిణామం. అయితే ఈ పరిస్థితి ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. అగ్రరాజ్యాధినేత ట్రంప్ మహాశయుడు ఏ రోజు ఏ నిర్ణయం తీసుకుంటారో, ఏ రోజు ఏ దేశంపై సుంకాల మోత మోగిస్తారో తెలియదు కాబట్టి, ఏ క్షణమైనా మార్కెట్లు మళ్లీ ఒడిదుడుకులకు గురైతే ఆశ్చర్యపోనక్కరలేదు. ట్రంప్ ప్రతీకార సుంకాలు విధించడం, అందుకు చైనా కూడా దీటుగా ప్రతిస్పందించడంతో సోమవారం స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చవిచూశాయి.

కేవలం అమెరికా, చైనాయే కాకుండా జపాన్, హాంకాంగ్, తైవాన్, దక్షిణ కొరియా వంటి ఆసియా దేశాల మార్కెట్లు అల్లకల్లోలానికి గురయ్యాయి. ఇక భారత మార్కెట్ల గురించి ప్రత్యేకంగా చెప్పుకోనక్కర్లేదు. సెన్సెక్స్ 2,200, నిఫ్టీ 742 పాయింట్లు కోల్పోగా, మదుపరుల సంపదగా భావించే బిఎస్ఇలోని కంపెనీల మార్కెట్ విలువ సోమవారం ఒక్క రోజే 14 లక్షల కోట్లు తగ్గింది. దిగ్గజ పారిశ్రామికవేత్తలు అంబానీ, అదానీ వంటివారి సంపదకు సైతం మినహాయింపు దక్కలేదు. ఒక దశలో పది సెకన్లలోనే మదుపర్ల సంపద 20 లక్షల కోట్ల రూపాయల మేరకు ఆవిరైపోయిందంటే సుంకాల ఘాతం ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. కోవిడ్ కారణంగా లాక్‌డౌన్ విధించడంతో 2020 మార్చి 23న సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనమయ్యాయి. ఆ తర్వాత ఆ స్థాయిలో మార్కెట్లు పడిపోవడం ఇదే మొదటిసారి. సుంకాల బాదుడు వెనుక ట్రంప్‌కు పెద్ద వ్యూహమే ఉన్నట్లు ఆర్థికవేత్తలు అనుమానిస్తున్నారు.

పేరుకు అగ్రరాజ్యమే అయినా, ఆ దేశం మెడపై రుణాల కత్తి వేలాడుతోంది. అమెరికా ఇప్పటివరకూ చేసిన అప్పు అక్షరాలా 36 లక్షల కోట్ల డాలర్లు. పైగా ద్రవ్యలోటు కూడా జిడిపిలో ఆరు శాతానికి చేరుకుంది. అప్పులు చెల్లించేందుకు డబ్బుకు ఇబ్బంది అవుతున్న నేపథ్యంలో దిగుమతులపై సుంకాలు పెంచి, దేశాన్ని ఆర్థిక మాంద్యంలోకి నెట్టి వడ్డీ రేట్లు తగ్గించుకోవాలన్నది ట్రంప్ వ్యూహంగా అనుమానిస్తున్నారు. అందుకనే కాబోలు, స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్నా ట్రంప్ పట్టించుకోకపోగా, సుంకాల కారణంగా ద్రవ్యోల్బణం పెరగదనీ, వడ్డీరేట్లు తగ్గిస్తే అంతా సర్దుకుంటుందని అమెరికా కేంద్ర బ్యాంక్ ఫెడరల్ రిజర్వ్‌పై ఒత్తిడి తెస్తున్నారు. 'అమెరికా బలంగా ఉంది.సుంకాలు విధించిన తర్వాత ఉద్యోగాలు, పెట్టుబడులు అమెరికాకు తిరిగి వస్తున్నాయి. మాతో రాజీకి రావాలని యూరోపియన్, ఆసియా నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు' అని ట్రంప్ దబాయిస్తున్నారు. కానీ రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన చైనా మాత్రం ట్రంప్ బెదిరింపులకు లొంగడం లేదు. అమెరికా ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలు విధించడంతో ఆగకుండా, కీలక ఖనిజాల సరఫరాను నిలిపివేస్తామంటూ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఈ ఇరు దేశాలూ వాణిజ్య యుద్ధానికి దిగితే, ఆ ప్రభావం అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందనడంలో సందేహం లేదు. ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారత్‌కు ఇది మరీ ప్రమాదకరం. మరోవైపు తాజా పరిణామాల కారణంగా భారతీయ ఐటి కంపెనీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అమెరికా, యూరప్‌లలో ఆర్థిక మాంద్యం ఏర్పడుతుందన్న భయాలవల్ల భారతీయ ఐటి కంపెనీలకు కాంట్రాక్టులు తగ్గే అవకాశం ఉంటుంది. మన ఐటి కంపెనీలకు వచ్చే ఆదాయంలో 60 శాతం అక్కడినుంచే కావడం అందుకు కారణం.ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ జెపి మోర్గాన్ సైతం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం నెలకొనే అవకాశాలు 60 శాతం ఉన్నట్లు అంచనా వేయడం ఈ సందర్భంగా గమనార్హం. ఈ దశలో సరికొత్త వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునేందుకు పలు దేశాలు అగ్రరాజ్యం ఎదుట క్యూ కడుతున్నాయంటూ వస్తున్న వార్తల్లో ఆశ్చర్యం ఏముంటుంది? ఇలా ఇప్పటికే 50 దేశాలు ముందుకు వచ్చినట్లు స్వయంగా శ్వేతసౌధం ప్రకటించడం కూడా మంగళవారంనాడు మార్కెట్లు కోలుకోవడానికి గల కారణాలలో ఒకటని చెప్పవచ్చు. కాబట్టి చర్చలు మాత్రమే మార్కెట్ల పతనాన్ని ఆపగలవు. సుంకాల మోత తప్పించుకునేందుకు అగ్రరాజ్యంతో చర్చలు జరపడం మినహా ప్రస్తుతానికి భారత్ ముందు మరో అవకాశం లేదు.

# ఉరిశిక్షలు అమానవీయమా?




%ఒకవంక ఉరిశిక్షలు లేని వైపుగా ప్రపంచం ప్రయాణిస్తుండగా, రోజురోజుకు అత్యధికంగా దేశాలు చట్టపరంగా ఉరిశిక్షలను రద్దు చేయడమో, చట్టంలో ఉన్నప్పటికీ అమలు చేయకుండా ఉండటమో లేదా పరిమితంగా అమలు చేయడమో చేస్తుండగా, గత పదేళ్లలో అకస్మాత్తుగా రికార్డు స్థాయిలో ఉరిశిక్షల అమలు ఆందోళన కలిగిస్తున్నది. అయితే, అమలు చేస్తున్న దేశాల సంఖ్య తగ్గుతూ ఉండడంతో మరణశిక్షలు లేని ప్రపంచం త్వరలో సాధ్యం అనే అభిప్రాయం కలుగుతున్నది. 2015 తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉరిశిక్షలు అత్యధికంగా నమోదయ్యాయని, 2024 లో 15 దేశాలలో 1,500 మందికి పైగా మరణశిక్ష అమలు చేశారని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వార్షిక నివేదిక వెల్లడించింది. మరణశిక్షలు 2024 నివేదిక ప్రకారం, 2024లో 1,518 మరణశిక్షలు నమోదయ్యాయి. 2015 తర్వాత అత్యధిక సంఖ్య (కనీసం 1,634) మధ్యప్రాచ్యంలో నమోదయ్యాయి.

అయితే, వరుసగా రెండవ సంవత్సరం, మరణశిక్షలను అమలు చేస్తున్న దేశాలు రికార్డు స్థాయిలో అత్యల్ప స్థాయి లో ఉన్నాయి. ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న చైనాలో ఉరి తీయబడినట్లు భావిస్తున్న వేలాది మంది వ్యక్తుల సంఖ్య లేదు, అలాగే ఉత్తర కొరియా, వియత్నాం కూడా మరణశిక్షను విస్తృతంగా ఆశ్రయిస్తున్నాయని తెలుస్తున్నది. పాలస్తీనా, సిరియాలో కొనసాగుతున్న సంక్షోభాల కారణంగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఒక సంఖ్యను నిర్ధారించలేకపోయింది. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా దేశాలే మొత్తం మీద అమలులో ఉన్న మరణశిక్షల సంఖ్య పెరగడానికి కారణమయ్యాయి. మొత్తం మీద, ఈ మూడు దేశాలలో 1,380 మరణశిక్షలు అమలు అయ్యాయి. ఇరాక్ తన మరణశిక్షలను దాదాపు నాలుగు రెట్లు పెంచింది (కనీసం 16 నుండి 63కి). సౌదీ అరేబియా తన వార్షిక మరణశిక్షల సంఖ్యను రెట్టింపు చేసింది (172 నుండి కనీసం 345కు). ఇరాన్ గత సంవత్సరం కంటే 119 మందిని ఉరితీసింది (కనీసం 853 నుండి కనీసం 972లు). ఇవి తెలిసిన మొత్తం మరణశిక్షలలో 64%.

'మరణశిక్ష అనేది నేటి ప్రపంచంలో చోటులేని ఒక అసహ్యకరమైన నేరం. వేల కొద్దీ మరణశిక్షలకు కారణమని మేము విశ్వసించే కొన్ని దేశాలలో గోప్యత పరిశీలనను కప్పిపుచ్చుతూనే ఉన్నప్పటికీ, మరణశిక్షను నిలుపుకున్న రాష్ట్రాలు ఒక వివిక్త మైనారిటీ అని స్పష్టంగా తెలుస్తుంది. 2024లో కేవలం 15 దేశాలు మాత్రమే మరణశిక్షలను అమలు చేస్తున్నాయి. ఇది వరుసగా రెండవ సంవత్సరం రికార్డు స్థాయిలో అత్యల్ప సంఖ్య, ఇది ఈ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షనుండి దూరంగా ఉండటానికి సంకేతం' అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామర్డ్ తెలిపారు. 'గత సంవత్సరం మరణాల సంఖ్య గణనీయంగా పెరగడానికి ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా కారణమయ్యాయి. తెలిసిన మరణశిక్షలలో 91% కంటే ఎక్కువ అమలు చేశారు. మానవ హక్కులను ఉల్లంఘించాయి. మాదకద్రవ్యాల సంబంధిత, ఉగ్రవాద ఆరోపణల కోసం ప్రజల ప్రాణాలను నిర్దాక్షిణ్యంగా తీసుకున్నాయి. '2024లో అత్యధిక సంఖ్యలో మరణశిక్షలు అమలు చేసిన ఐదు దేశాలు చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, యెమెన్.మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్న అధికారులు 2024 అంతటా, ప్రజాభద్రతను మెరుగుపరుస్తుందని లేదా జనాభాలో భయాన్ని కలిగించడానికి తప్పుడు నెపం తో నాయకులు మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చూసింది. కరోనా మహమ్మారి ముగిసినప్పటి నుండి మరణశిక్షలలో స్థిరమైన పెరుగుదల ధోరణిని నమోదు చేస్తున్న అమెరికాలో 25 మందికి ఉరిశిక్ష విధించారు. 2023లో విధించిన 23 మందికన్నా ఒకరికి ఎక్కువ. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ట్రంప్ 'హింసాత్మక రేపిస్టులు, హంతకులు, రాక్షసుల నుండి' ప్రజలను రక్షించడానికి మరణశిక్షను ఒక సాధనంగా పదేపదే ఉపయోగించారు. ఆయన అమానవీయ వ్యాఖ్యలు మరణశిక్ష నేరాలపై ప్రత్యేకమైన నిరోధక ప్రభావాన్ని కలిగి ఉందనే తప్పుడు కథనాన్ని ప్రోత్సహించాయి. మధ్యప్రాచ్య ప్రాంతంలోని కొన్ని దేశాలలో, మానవ హక్కుల రక్షకులు, అసమ్మతివాదులు, నిరసనకారులు, రాజకీయ ప్రత్యర్థులు, జాతి మైనారిటీలను నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షలను ఉపయోగించారు.'పాలకులను సవాలు చేయడానికి ధైర్యం చేసేవారు అత్యంత క్రూరమైన శిక్షలను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఇరాన్, సౌదీ అరేబియాలో మాట్లాడేంత ధైర్యవంతులైన వారిని నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షను ఉపయోగించారు' అని ఆగ్నెస్ కల్లామార్డ్ పేర్కొన్నారు. '2024లో, ఉమెన్ లైఫ్ ఫ్రీడమ్ తిరుగుబాటు సమయంలో ఇస్లామిక్ రిపబ్లిక్ స్థాపనను సవాలు చేసిన వ్యక్తులను శిక్షించడానికి ఇరాన్ మరణశిక్షను ఉపయోగించడంలో పట్టుదలతో ఉంది'.'గత సంవత్సరం వారిలో ఇద్దరు మానసిక వైకల్యం ఉన్న యువకుడితో సహా అన్యాయమైన విచారణలు, హింసతో కళంకితమైన 'ఒప్పుకోలు' తర్వాత తిరుగుబాటుకు సంబంధించి ఉరి తీయబడ్డారు. పాలకులు అధికారంపై తమ పట్టును బిగించుకోవడానికి ఎంత దూరం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారో రుజువు చేసింది. 2011 నుండి 2013 మధ్య 'ప్రభుత్వ వ్యతిరేక' నిరసనలకు మద్దతు ఇచ్చిన దేశంలోని షియా మైనారిటీ జాతీయులను శిక్షించడానికి, రాజకీయ అసమ్మతిని నిశ్శబ్దం చేయడానికి సౌదీ అధికారులు మరణశిక్షను ఆయుధంగా ఉపయోగించడం కొనసాగించారు. ఆగస్టులో అల్-ఖైదాలో చేరడానికి సంబంధించిన ఉగ్రవాద సంబంధిత నేరాలకు అధికారులు అబ్దుల్ మజీద్ అల్-నిమ్రను ఉరి తీశారు.ప్రారంభ కోర్టు పత్రాలు నిరసనలలో పాల్గొనాన్ని సూచిస్తున్నప్పటికీ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో మరణశిక్షలను తిరిగి అమలు చేయాలనే ఉద్దేశాన్ని ప్రకటించింది. బుర్కినా ఫాసో సైనిక అధికారులు సాధారణ నేరాలకు మరణ శిక్షను తిరిగి ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రకటించారు. 2024లో అమలు చేసిన ఉరిశిక్షలలో 40% కంటే ఎక్కువ మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు చట్టవిరుద్ధంగా అమలు చేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం, ప్రమాణాల ప్రకారం, మరణశిక్షను 'అత్యంత తీవ్రమైన నేరాలకు' పరిమితం చేయాలి. మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం ఈ పరిమితిని చేరుకోదు. 'చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, సింగపూర్‌లలో మాదకద్రవ్యాల సంబంధిత ఉరిశిక్షలు ప్రబలంగా ఉన్నాయి. దీనికి ఎటువంటి నిర్ధారణ సాధ్యం కానప్పటికీ బహుశా వియత్నాం అనేక సందర్భాల్లో మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన వారిపై అసమాన ప్రభావాన్ని చూపుతుందని స్పష్టమైంది. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణాను తగ్గించడంలో ఇది ఎటువంటి నిరూపితమైన ప్రభావాన్ని చూపలేదు' అని ఆగ్నెస్ తెలిపారు.

'మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రోత్సహించే నాయకులు అసమర్థమైన, చట్టవిరుద్ధమైన పరిష్కారాలను ప్రతిపాదిస్తున్నారు.మాల్దీవులు, నైజీరియా, టోంగా వంటి మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్న దేశాలు, మానవ హక్కులను తమ మాదకద్రవ్య విధానాలలో కేంద్రంగా ఉంచడానికి వారిని ప్రోత్సహించాలి' అని సూచించారు. మరణశిక్షల సంఖ్య పెరిగినప్పటికీ, వాటిని అమలు చేసిన దేశాలు కేవలం 15 దేశాలు మాత్రమే. 113 దేశాలు పూర్తిగా రద్దు చేయగా, మొత్తం 145 దేశాలు చట్టంలో లేదా ఆచరణలో మరణశిక్షను రద్దు చేశాయి. 2024లో జింబాబ్వే సాధారణ నేరాలకు మరణశిక్షను రద్దు చేసే బిల్లుపై చట్టంగా సంతకం చేసింది. మొదటిసారిగా, ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది మరణశిక్ష వాడకంపై తాత్కాలిక నిషేధంపై పదవ జనరల్ అసెంబ్లీ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. మలేషియాలో మరణశిక్ష సంస్కరణలు కూడా ఉరిశిక్షకు గురయ్యే ప్రమాదం ఉన్న వ్యక్తుల సంఖ్యను 1,000 కంటే ఎక్కువ తగ్గించడానికి దారితీశాయి. ఇంకా అంతర్జాతీయంగా మరణశిక్షలు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం ప్రభావం చూపుతున్నది. జపాన్‌లో దాదాపు ఐదు దశాబ్దాలు మరణశిక్ష అనుభవించిన హకమడ ఇవావో సెప్టెంబర్ 2024లో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఇది 2025 వరకు కొనసాగింది. మార్చిలో, విచారణలో తీవ్రమైన లోపాలు ఉన్నప్పటికీ అలబామాలో మరణశిక్ష విధించబడిన నల్లజాతి వ్యక్తి రాకీ మైయర్స్‌కు అతని కుటుంబం, న్యాయ బృందం, మాజీ జ్యూరీ, స్థానిక కార్యకర్తలు, అంతర్జాతీయ సమాజం నుండి వచ్చిన పిలుపుల మేరకు క్షమాభిక్ష ప్రసాదించబడింది. మరణశిక్షను అంతం చేయాలని ప్రచారం చేయడానికి ప్రజలు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, అది నిజంగా పని చేస్తుంది అని ఆగ్నెస్ కల్లామార్డ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# వృద్ధులను స్వేచ్ఛగా బతకనిద్దాం



ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, న్యూక్లియర్ కుటుంబాల వైపు మళ్లడం వల్ల చాలామంది వృద్ధులకు కుటుంబ సంరక్షణ లేకుండాపోయింది. కొన్ని కుటుంబాలకు బయటి సహాయం తీసుకోవడం తప్ప వేరే మార్గం ఉండదు. చాలామంది వృద్ధులను నిర్లక్ష్యం చేయడం, విడిచిపెట్టడం వంటివి చేస్తారు. నానాటికీ పెరుగుతున్న వృద్ధుల జనాభాతో వృద్ధాశ్రమాలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.వృద్ధాశ్రమం పదవీ విరమణ గృహం అని కూడా పిలుస్తారు. ఇది నర్సింగ్, సహాయక జీవన సౌకర్యాలతో కూడిన నివాస సౌకర్యం వృద్ధుల కోసం రూపొందించబడింది.వారు తమ జీవన నాణ్యతను కాపాడుకోవడానికి భోజనం, హౌస్ కీపింగ్, వైద్య సంరక్షణ, వినోద కార్యకలాపాల నుండి అవసరమైన సహాయం, సంరక్షణను అందుకుంటారు. వృద్ధాశ్రమం ఉద్దేశం మరెక్కడా లేని వారికి, వారికి మద్దతు ఇవ్వడానికి ఎవరూ లేని వారికి సురక్షితమైన స్వర్గధామం. కొంతమంది వృద్ధులు స్వచ్ఛందంగా వృద్ధాశ్రమంలోకి వెళుతుండగా, మరి కొంత మంది ఆర్థిక, సామాజిక లేదా ఆరోగ్య సంబంధిత పరిస్థితుల కారణంగా ఇతరులను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక వృద్ధాశ్రమాలకు వెళుతున్నారు. వృద్ధాశ్రమాలు ప్రైవేట్ యాజమాన్యం లేదా ప్రభుత్వం లేదా లాభాపేక్షలేని సంస్థలు నిర్వహించబడతాయి. వృద్ధాశ్రమం ప్రాథమిక లక్ష్యం వృద్ధులకు సహాయక, సంరక్షణ వాతావరణాన్ని అందించడం, వారి శారీరక మానసిక శ్రేయస్సును నిర్ధారించడం. వృద్ధాశ్రమాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం మారుతున్న ప్రజల జీవనశైలి. పూర్వం కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలుగా ఉండేవి, అక్కడ పెద్దలను గౌరవించేవారు, వారి పిల్లలు, మనుమలను చూసుకునేవారు. అయినప్పటికీ, ఉమ్మడి కుటుంబాల ప్రారంభంతో వృద్ధులు తరచుగా తమను తాము రక్షించుకోవడానికి ఒంటరిగా మిగిలిపోతారు. పిల్లలు మంచి ఉద్యోగావకాశాల కోసం దూరమవుతారు. వృద్ధులు ఒంటరిగా, నిర్లక్ష్యానికి గురవుతున్నారు. మారుతున్న జీవనశైలి, పెరిగిన జీవన కాలపు అంచనా, పెరుగుతున్న జీవన వ్యయం, సమాజంలో మారుతున్న మహిళల పాత్ర వంటి కారణాల వల్ల ఇవి బాగా ప్రాచుర్యం పొందాయి. వృద్ధాశ్రమాలు సరైన పరిష్కారం కానప్పటికీ వృద్ధులు సుఖంగా జీవించడానికి, వారికి అవసరమైన సంరక్షణను పొందేందుకు అవి సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తాయి. సమాజం వృద్ధులపట్ల ప్రాముఖ్యతను గుర్తించి, వారు నిర్లక్ష్యం చేయబడకుండా, వెనుకబడి ఉండకుండా ఉండేలా చర్యలు తీసుకుంటాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ ఏజింగ్ ప్రకారం అరవై దాటిన వారిని వృద్ధులుగా గుర్తిస్తున్నారు. నేడు దేశంలోని 140 కోట్ల జనాభాలో వృద్ధుల జనాభా 10 శాతానికి పైగా ఉంది. 2036 నాటికి 15 శాతానికి అనగా సుమారు 22.7 కోట్లు పెరుగుతుందని అంచనా.2050 నాటికి 20.8 శాతానికి సుమారు 34.7 కోట్లు రెండింతలు పెరుగుతుందని అంచనా. మనదేశం ఉమ్మడి కుటుంబ సంప్రదాయాలు విచ్ఛిన్నమై, సంస్థాగత సంరక్షణ మౌలిక సదుపాయాలు కూడా లేని సమయంలో వృద్ధాప్య జనాభా పెరుగుదలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.హెల్ప్ ఏజ్ ఇండియా నివేదిక ప్రకారం 2026 నాటికి దేశంలో వృద్ధుల సంఖ్య 17 కోట్లకు పెరుగుతుందని అంచనా. ఈ నేపథ్యంలో వారి పట్ల ప్రభుత్వాలు సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారతీయ సమాజం మెరుగైన భవిష్యత్తు దిశగా ప్రయాణించాలంటే- వృద్ధులను వదిలించుకోవాలన్న ఆలోచనల్ని వీడాలి. పెద్ద వయస్కుల అపార అనుభవాన్ని సమాజ హితానికి ఉపయోగించుకోవాలన్న విజ్ఞతతో వ్యవహరించాలి. అర్థవంతమైన సామాజిక సంబంధాలే వృద్ధుల ఆరోగ్యం, శ్రేయస్సుపై తీవ్ర ప్రభావం చూపుతాయి.

అందుకే వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడంతో పాటు కుటుంబసభ్యులు వారి పట్ల ప్రేమగా వ్యవహరించాలి. అందుకు ప్రపంచ దేశాల్లోని యువత, ఆరోగ్యసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఐకాస పిలుపునిచ్చింది. వృద్ధాశ్రమాలు మన సమాజంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటాయి. మన పెద్దలకు ఓదార్పు, సంరక్షణను అందిస్తాయి. అన్ని వృద్ధాశ్రమాలు ఒకే విధమైన సంరక్షణను అందించవు, అందించిన సేవలు చాలా మారవచ్చు. కొన్ని వృద్ధాశ్రమాలు డబ్బులు తీసుకుని వారికి సేవలు చేస్తే, మరి కొన్ని వృద్ధాశ్రమాలు ఎటువంటి డబ్బులు తీసుకోకుండా సేవలను అందిస్తున్నాయి. సమాజంలోని ప్రతి ఒక్కరూ కొన్ని పనులను చేపట్టడం ద్వారా వృద్ధులకు సహాయం చేయవచ్చు. వాకింగ్, తినడం లేదా ఇంటి పనుల వంటి రోజువారీ పనులలో వారికి సహాయం చేయండి. రెగ్యులర్ చెక్ అప్‌లను చేయించమే కాకుండా సకాలంలో మందులు అందించాలి,

# హెల్మెట్ వాడకపోతే జరిమానా బాదుడు..

# కొనుగోలు సమయంలో ఈ టిప్స్ మస్ట్

భారతదేశంలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోతూ ఉన్నారు. అయితే ముఖ్యంగా బైక్ ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్లే మరణించే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో హెల్మెట్ వాడకాన్ని దేశంలో తప్పనిసరి చేశారు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం హెల్మెట్ కొనే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం.

ప్రస్తుత రోజుల్లో బైక్ నడిపే వారికి హెల్మెట్ అనేది తప్పనిసరి అవసరంగా మారింది. చాలా మంది తమ వాహనాలను హెల్మెట్ లేకుండా నడుపుతున్నప్పటికీ నిబంధనల ప్రకారం దానిని ధరించడం తప్పనిసరి. అయితే హెల్మెట్ కొనుగోలు చేసే సమయంలో కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మీకు సరిగ్గా సరిపోయే హెల్మెట్‌ను ధరిస్తే మీ రైడ్‌ను మీరు అంత ఆశ్వాదించగలరు. మీరు ధరించే హెల్మెట్ సౌకర్యంగా లేకపోతే బైక్ రైడ్ అంటేనే చిరాకు వచ్చే పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలో హెల్మెట్ కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తపై ఓ లుక్కేద్దాం.

భారతదేశం లాంటి దేశంలో తీవ్రమైన ఉష్ణోగ్రతలు ఉండడం పరిపాటి. ఈ నేపథ్యంలో సరైన వెంటిలేషన్‌కు మద్దతు ఇచ్చే హెల్మెట్ కొనడం చాలా అవసరం. ముఖ్యంగా వేసవి కాలంలో హెల్మెట్ వెంటిలేషన్ లేకపోతే అది మరింత చిరాకు తెప్పిస్తుంది. అలాగే ముదురు రంగులు ఎక్కువ వేడిని గ్రహిస్తాయి కాబట్టి ప్రజలు నల్లటి హెల్మెట్ కొనకుండా ఉండాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.



**ఆకారం, పరిమాణం**

ప్రతి వ్యక్తికి ప్రత్యేకమైన తల ఆకారం, పరిమాణం ఉంటుంది. ఒకరి శరీర నిర్మాణాన్ని అర్థం చేసుకుని దానికి సరిపోయే హెల్మెట్ కొనడం చాలా ముఖ్యం. హెల్మెట్ వదులుగా ఉంటే అది డ్రైవర్‌కు అసౌకర్యంగా అనిపిస్తుంది. అలాగే వారి దృష్టికి కూడా ఆటంకం కలిగిస్తుంది. అల్టా హెల్మెట్ మరీ టైట్‌గా ఉంటే అది ఊపిరాడకుండా చేస్తుంది. అలాగే తల కదలికకు కూడా ఆటంకం కలిగిస్తుంది. సరిగ్గా అమర్చి ఉండే హెల్మెట్ ఎల్లప్పుడూ పెద్ద కదలికలను నిరోధిస్తుంది. అలాగే వారి చర్మం లేదా జుట్టును లాగినట్లు అనిపించదు.

హెల్మెట్లకు సంబంధించిన ముఖ్య ఉద్దేశ్యం డ్రైవర్ తలకు గాయాల నుంచి రక్షించడం. ఫలితంగా తల ఆకారం, పరిమాణానికి అనుగుణంగా హెల్మెట్‌ను బిగించడం చాలా ముఖ్యం. హెల్మెట్ బయటకు దొర్లుతుంటే అది వదులుగా ఉందని, డ్రైవర్‌కు అసౌకర్యాన్ని కలిగిస్తుందని అర్థం.

**విజర్**

హెల్మెట్ అతి ముఖ్యమైన భాగాలలో ఒకటి దాని విజర్. చాలా మంది దీనిని విస్మరించి స్టైలిష్ వైజర్ల కోసం వెళతారు. ఇది డ్రైవర్ దృష్టిని ప్రభావితం చేస్తుంది. విజర్ అనేది మీకు స్పష్టమైన దృష్టిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

**ఐఎస్ఐ మార్క్**

అన్ని హెల్మెట్లు డ్రైవర్లకు గాయాల నుంచి భద్రత కల్పిస్తాయని చెప్పినప్పటికీ వాటి ఐఎస్ఐ గుర్తును కూడా తనిఖీ చేయడం ముఖ్యం. ఐఎస్ఐ గుర్తు ఉంటే, ఆ హెల్మెట్ సంస్థ నిర్వచించిన సంబంధిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందని నిర్ధారిస్తుంది.

# టీనేజర్ల భద్రతకు ఇన్‌స్టాగ్రామ్ కీలక చర్యలు.. ఇక ఆ అనుమతి తప్పనిసరి

ప్రస్తుత కాలంలో పెరిగిన టెక్నాలజీ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ వాడడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా ఈ స్మార్ట్ ఫోన్స్ ద్వారా సోషల్ మీడియా యాప్స్‌ను వాడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. అయితే టీనేజర్లు ఈ సోషల్ మీడియా యాప్స్ విషయంలో ఆసక్తి కనబరుస్తున్న నేపథ్యంలో ప్రముఖ యాప్ ఇన్‌స్టాగ్రామ్ కీలక నిర్ణయం తీసుకుంది.

16 ఏళ్లలోపు ఉన్న ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు ఇకపై తల్లిదండ్రుల అనుమతి లేకుండా బోల్డ్ కంటెంట్ వీక్షించకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా టీనేజర్ల కోసం భద్రతా చర్యలను విస్తృతం చేసే క్రమంలో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మెటా స్పష్టం చేసింది. 18 ఏళ్లలోపు వినియోగదారులకు భద్రతా చర్యలను ఫేస్‌బుక్, మెసెంజర్లకు విస్తరిస్తున్నట్లు కూడా పేర్కొంది. ముఖ్యంగా సోషల్ మీడియా యువకుల జీవితాలను తప్పుగా ప్రభావితం చేస్తుందనే ఆరోపణల నేపథ్యంలో ఇకపై తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించే అవకాశం ఇస్తామని మెటా గతేడాది సెప్టెంబర్‌లో ప్రకటించింది. ఆ నిర్ణయానికి అనుగుణంగా ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ టీనేజ్ యూజర్లకు ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ తాజా అప్‌డేట్స్ మొదట యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలోని వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయి. భవిష్యత్‌లో ప్రపంచ వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయి. ఈ మార్పుల ప్రకారం 16 ఏళ్లలోపు యువకులు తల్లిదండ్రులు అనుమతి ఇవ్వకపోతే ఇన్‌స్టాగ్రామ్ లైవ్ ఉపయోగించలేరు. అలాగే డైరెక్ట్ మెసేజ్‌లలో బోల్డ్ కంటెంట్ ఉంటే ఆ ఇమేజెస్‌ను బ్లర్ చేసే సదుపాయం ఫీచర్‌ను ఆఫ్ చేయడానికి తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి అవుతుంది. అలాగే మెటా




తన ఫేస్‌బుక్, మెసెంజర్ ప్లాట్‌ఫామ్‌లకు కూడా టీనేజ్ ఖాతా భద్రతలను విస్తరిస్తున్నట్లు పేర్కొంది.

టీనేజ్‌లో ఉన్న ఇన్‌స్టాగ్రామ్ యూజర్లకు ఇప్పటికే కొన్ని భద్రతా చర్యలు అందుబాటులో ఉన్నాయి. టీనేజర్ల ఖాతాలను డిఫాల్ట్‌గా ప్రైవేట్‌గా సెట్ చేయడం, అపరిచితుల నుంచి ప్రైవేట్ సందేశాలను బ్లాక్ చేయడం, ఫైట్ వీడియోలు వంటి సున్నితమైన కంటెంట్‌పై కఠినమైన పరిమితులు, 60 నిమిషాల తర్వాత యాప్ నుంచి నిష్క్రమించడానికి రిమైండర్లు, నిద్రవేళల్లో నోటిఫికేషన్లను ఆఫ్ చేయడం వంటి భద్రతా చర్యలు ఇన్‌స్టాగ్రామ్ తీసుకుంటుంది. అలాగే ఫేస్‌బుక్, మెసెంజర్‌లోని టీనేజర్ ఖాతాలు అనుచితమైన కంటెంట్, అవాంఛిత పరిచయాన్ని పరిమితం చేయడానికి ఇలాంటి ఆటోమేటిక్ రక్షణలను అందిస్తాయి. సెప్టెంబర్‌లో ఈ చర్యలు మొదటగా తీసుకోవడం ప్రారంభించారు. ఇప్పటివరకు కనీసం 54 మిలియన్ల టీనేజర్ల ఖాతాలకు రక్షణ చర్యలు తీసుకున్నామని మెటా పేర్కొంది.

# ఎండలతో ఎలక్ట్రిక్ సైకిళ్లకు ప్రమాదమా..?



ప్రస్తుత కాలంలో పెరిగిన టెక్నాలజీ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ వాడడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా ఈ స్మార్ట్ ఫోన్స్ ద్వారా సోషల్ మీడియా యాప్స్‌ను వాడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. అయితే టీనేజర్లు ఈ సోషల్ మీడియా యాప్స్ విషయంలో ఆసక్తి కనబరుస్తున్న నేపథ్యంలో ప్రముఖ యాప్ ఇన్‌స్టాగ్రామ్ కీలక నిర్ణయం తీసుకుంది.

16 ఏళ్లలోపు ఉన్న ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు ఇకపై తల్లిదండ్రుల అనుమతి లేకుండా బోల్డ్ కంటెంట్ వీక్షించకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా టీనేజర్ల కోసం భద్రతా చర్యలను విస్తృతం చేసే క్రమంలో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మెటా స్పష్టం చేసింది. 18 ఏళ్లలోపు వినియోగదారులకు భద్రతా చర్యలను ఫేస్‌బుక్, మెసెంజర్లకు విస్తరిస్తున్నట్లు కూడా పేర్కొంది. ముఖ్యంగా సోషల్ మీడియా యువకుల జీవితాలను తప్పుగా ప్రభావితం చేస్తుందనే ఆరోపణల నేపథ్యంలో ఇకపై తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించే అవకాశం ఇస్తామని మెటా గతేడాది సెప్టెంబర్‌లో ప్రకటించింది. ఆ నిర్ణయానికి అనుగుణంగా ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ టీనేజ్ యూజర్లకు ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ తాజా అప్‌డేట్స్ మొదట యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలోని వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయి. భవిష్యత్‌లో ప్రపంచ వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయి. ఈ మార్పుల ప్రకారం 16 ఏళ్లలోపు యువకులు తల్లిదండ్రులు అనుమతి ఇవ్వకపోతే ఇన్‌స్టాగ్రామ్ లైవ్ ఉపయోగించలేరు. అలాగే డైరెక్ట్ మెసేజ్‌లలో బోల్డ్ కంటెంట్ ఉంటే ఆ ఇమేజెస్‌ను బ్లర్ చేసే సదుపాయం ఫీచర్‌ను ఆఫ్ చేయడానికి తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి అవుతుంది. అలాగే మెటా తన ఫేస్‌బుక్, మెసెంజర్ ప్లాట్‌ఫామ్‌లకు కూడా టీనేజ్ ఖాతా భద్రతలను విస్తరిస్తున్నట్లు పేర్కొంది. టీనేజ్‌లో ఉన్న ఇన్‌స్టాగ్రామ్ యూజర్లకు ఇప్పటికే కొన్ని భద్రతా చర్యలు అందుబాటులో ఉన్నాయి. టీనేజర్ల ఖాతాలను డిఫాల్ట్‌గా ప్రైవేట్‌గా సెట్ చేయడం, అపరిచితుల నుంచి ప్రైవేట్ సందేశాలను బ్లాక్ చేయడం, ఫైట్ వీడియోలు వంటి సున్నితమైన కంటెంట్‌పై కఠినమైన పరిమితులు, 60 నిమిషాల తర్వాత యాప్ నుంచి నిష్క్రమించడానికి రిమైండర్లు, నిద్రవేళల్లో నోటిఫికేషన్లను ఆఫ్ చేయడం వంటి భద్రతా చర్యలు ఇన్‌స్టాగ్రామ్ తీసుకుంటుంది. అలాగే ఫేస్‌బుక్, మెసెంజర్‌లోని టీనేజర్ ఖాతాలు అనుచితమైన కంటెంట్, అవాంఛిత పరిచయాన్ని పరిమితం చేయడానికి ఇలాంటి ఆటోమేటిక్ రక్షణలను అందిస్తాయి.

## ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా ఎదుగుతున్న పతంజలి!




స్వామి రామదేవ్, ఆచార్య బాలకృష్ణల నాయకత్వంలో పతంజలి ఆయుర్వేదం భారతీయ ఆయుర్వేదాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. సహజ, సేంద్రీయ ఉత్పత్తులతో, విశ్వసనీయత, సరసమైన ధరలతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. ఇ-కామర్స్, బలమైన పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రపంచ మార్కెట్లో పతంజలి విస్తరిస్తోంది. రైతులకు మద్దతుగా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న పతంజలి, ఆరోగ్యం, సంక్షేమంపై దృష్టి పెడుతోంది.

యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ కృషి కారణంగా పతంజలి ఆయుర్వేదం ఇప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కొత్త వ్యూహాలతో ముందుకు వస్తోంది. పతంజలి ఆయుర్వేదం భారతీయ సాంప్రదాయ వైద్యం ఆయుర్వేదాన్ని ప్రోత్సహించే ప్రపంచ శక్తిగా అవతరించింది. ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని వ్యాప్తి చేయాలనే కలను నెరవేర్చడంలో సంస్థ ముఖ్యమైన చర్యలు తీసుకుంటోంది. పతంజలి విదేశాల్లో ప్రజాదరణ పొందటానికి కారణం స్వదేశీ బ్రాండ్‌గా దానికి ఉన్న గుర్తింపు. పతంజలి కంపెనీ కేవలం ఒక వ్యాపారం మాత్రమే కాదని, మొత్తం సమాజం, మానవ సంక్షేమం పట్ల బాధ్యత వహించాలని యోగా గురువు స్వామి రాందేవ్ అన్నారు. ఇప్పుడు అది ఒక ఉద్యమంగా ముందుకు సాగుతోంది. రాందేవ్ మాట్లాడుతూ.. పతంజలి ఉత్పత్తులు ప్రజలు సహజ జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత్సహిస్తాయి. విదేశాల్లోని వినియోగదారులు పతంజలి ఉత్పత్తులను ఎంతగానో ఆదరిస్తున్నారు.

**అమెరికా, బ్రిటన్‌లో కూడా..**

ప్రపంచంలోని అనేక దేశాలలో కోట్లాది మంది పతంజలి ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు. ఈ ఉత్పత్తులు ఆధునిక, సేంద్రీయ, సాంప్రదాయ ప్రత్యామ్నాయాలకు పర్యాయపదంగా మారాయి. పతంజలి ఆరోగ్యం, విద్య, ఆధ్యాత్మికత, మానవ సంక్షేమానికి సంబంధించిన ఉత్పత్తులను తయారు చేయడంపై దృష్టి పెడుతోంది. పతంజలి సేంద్రీయ ద్రావణాల ప్రయోజనాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. పతంజలి అంతర్జాతీయంగా తనను తాను విస్తరించుకుంది. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలలో కూడా తన ఉనికిని పెంచుకోవాలని యోచిస్తోంది. ఇది కాకుండా, దాని ఉత్పత్తులు పతంజలి ఆన్‌లైన్ స్టోర్ నుండి వినియోగదారులకు సులభంగా లభిస్తాయి.

పతంజలి ఆయుర్వేద తన ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం, వెల్నెస్‌ను ప్రోత్సహించడానికి చురుకుగా పనిచేస్తోంది. ఇందులో ఆహార పదార్థాలు, మందులు, శరీర సంరక్షణ ఉత్పత్తులు, మూలికా వస్తువులు, పుస్తకాలు ఉన్నాయి. మార్కెట్లో లభించే ఇతర రసాయనాలతో కూడిన ఉత్పత్తుల కంటే తమ ఉత్పత్తులన్నీ సహజమైనవి, సేంద్రీయమైనవి, సురక్షితమైనవని కంపెనీ పేర్కొంది. పతంజలి ఉత్పత్తుల ధర, సులభంగా లభ్యత కారణంగా వినియోగదారులు వాటి వైపు ఆకర్షితులవుతున్నారు. పతంజలి ఇటీవల డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రపంచంలోని అనేక దేశాలకు తన పరిధిని విస్తరించింది. పతంజలి బలమైన పంపిణీ నెట్‌వర్క్‌ను నిర్మించుకుంది. వ్యాపార భాగస్వామ్యాల ద్వారా కంపెనీ పెద్ద సంఖ్యలో ఖాతాదారులను అభివృద్ధి చేసుకుంది. ఆయుర్వేదం పట్ల ప్రజల్లో కొత్త విశ్వాసం ఏర్పడింది. దీని కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో పతంజలి ఉత్పత్తుల వినియోగం క్రమంగా పెరుగుతోంది.

పతంజలి ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్‌ను ప్రారంభించింది. రైతుల ఆదాయాన్ని పెంచడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రాజెక్టులో కంపెనీ మొదట రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టింది. భవిష్యత్తులో రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టాలని టార్గెట్‌గా పెట్టుకుంది. పతంజలి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయడానికి వీలుగా ఈ పార్కును నిర్మించారు. తద్వారా రైతులకు మెరుగైన మార్కెట్ లభిస్తుంది. ఇది సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించేందుకు దోహద పడుతోంది.

## తగ్గేదిలే అంటున్న బంగారం, వెండి ధరలు.. తులం ధర ఎంత? ఇక కొనడం కష్టమేనా?



%+శీశ్రీs ూతీఱవెవ ఛీసఙవ%: మళ్లీ బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. ప్రపంచ మార్కెట్‌లో..

బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత వారం రోజుల నుంచి తగ్గుతూ వచ్చిన పసిడి ధరలు నిన్నటి నుంచి రికార్డ్ సృష్టిస్తోంది. రూ.89 వేల వరకు వెళ్లిన తులం బంగారం ధర.. నిన్న ఉదయం ఏకంగా రూ.3000 వరకు ఎగాకి రూ.93,000 వరకు చేరుకుంది. ఇప్పుడు కూడా అదే రేంజ్‌లో కొనసాగుతోంది. నిన్నటి నుంచి భారీగా పెరుగూనే ఉంది. ప్రస్తుతం తులం బంగారం ధర రూ.93,390 వద్ద కొనసాగుతోంది.

అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ మార్కెట్ రేట్లు మన దేశంలో బంగారం ధరలపై ప్రభావం చూపుతాయి. ఇంకా అమెరికా డాలర్, రూపాయి మారక విలువ కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు కూడా బంగారం ధరలను నిర్ణయిస్తాయి. అందుకే గోల్డ్ ధరలు స్థిరంగా ఉండవు. ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బంగారు ఆభరణాల దిగుమతులపై సుంకాలు విధించడంతో పసిడి పరుగు ఆగింది. అది కాస్త ఇప్పుడు రివర్స్ అవుతోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధర 17 సార్లు ఆల్ టైమ్ రికార్డులను తాకింది. ఇక్కడి నుంచి బంగారం ధర రూ. లక్ష దిశగా దూసుకువెళుతున్న సమయంలో ఆగింది. కానీ కొందరేమో రూ.56 వేలకు దిగి వస్తుందని చెబుతుండగా, మరి కొంత మంది నిపుణులు లక్ష మార్క్ దాటే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇక ఏప్రిల్ 11వ తేదీన దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.

చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,760 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,540 వద్ద ఉంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

ఇక వెండి విషయానికొస్తే బంగార బాటలోనే పయనిస్తోంది. ఇది కూడా భారీగానే పెరిగింది. కిలో వెండి ధర రూ.97,100 వద్ద ఉంది. కొన్ని ప్రాంతాల్లో లక్షకుపైనే ఉంది.

## రాజస్థాన్ రాయల్స్ పై

# గుజరాత్ టైటాన్స్ ఘన విజయం









ఐపిఎల్‌లో భాగంగా బుధవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 58 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో గుజరాత్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. గుజరాత్‌కు ఇది నాలుగో విజయం కావడం విశేషం. 218 పరుగుల క్లిష్టమైన లక్ష్యంతో బ్యా టింగ్‌కు దిగిన రాజస్థాన్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలిం ది. హెట్‌మెయిర్ (52), కెప్టెన్ శాంసన్ (41) మాత్రమే రాణించారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది.

ఓపెనర్ సాయి సుదర్శన్ అద్భుత బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (2) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చి న జోస్ బట్లర్‌తో కలిసి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. బట్లర్ ఐదు ఫోర్లతో 36 పరుగులు చేశాడు. ఇక షారుక్ ఖాన్ కూడా ధాటిగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న షారుక్ 20 బం తుల్లోనే 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 36 పరుగులు చేశాడు. చివరల్లో రాహుల్ తెవాటియా 12 బంతుల్లో 24 (నాటౌట్), రషీద్ ఖాన్ 4 బంతుల్లో 12 పరుగులు చేయడంతో గుజరాత్ భారీ స్కోరును నమోదు చేసింది.



### పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| ఢిల్లీ | 3 | 3 | 0 | 6 | 1.25 |
| గుజరాత్ | 4 | 3 | 1 | 6 | 1.03 |
| బెంగళూరు | 4 | 3 | 1 | 6 | 1.01 |
| పంజాబ్ | 3 | 2 | 1 | 4 | 0.07 |
| కోల్‌కతా | 4 | 2 | 2 | 4 | 0.07 |
| లక్నో | 4 | 2 | 2 | 4 | 0.04 |
| రాజస్థాన్ | 4 | 2 | 2 | 4 | -0.18 |
| ముంబై | 5 | 1 | 4 | 2 | -0.01 |
| చెన్నై | 4 | 1 | 3 | 2 | -0.89 |
| హైదరాబాద్ | 5 | 1 | 4 | 2 | -1.62 |

నోట్: జ-జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# పిక్‌టాక్ : 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది.

వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది.సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది.

లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాణీ కపూర్ మరోసారి సౌత్ సినిమాల్లో నటించాలని కోరుకునే వారు చాలా మంది ఉన్నారు. మరి వాణి కపూర్ సౌత్ ఇండస్ట్రీలో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయా అనేది చూడాలి.

## పెళ్లి తర్వాత రకుల్ రచ్చ చూశారా..?

# అందాల తలపులు తెరిచేసి అలా..

స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ రీసెంట్ గా తన ప్రియుడిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందీ నిర్మాత జాకీ భగ్నానీతో ఏడడుగులు వేసింది ఈ ముద్దుగుమ్మ. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ హీరోయిన్.. ఇన్ని రోజులు పెళ్లి వేడుక ఫొటోస్ పంచుకొని మళ్ళీ తన ట్రాక్ లోకి వచ్చేసింది.పెళ్ళైనా తగ్గేదే లే.. అన్నట్లుగా హాట్ ఫోటో షూట్ చేసింది రకుల్. లేలేత ప్రాయాన్ని చూపిస్తూ కెమెరా ముందు రచ్చ చేసి ఆ ఫొటోస్ సామజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. దీంతో ఈ పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఢిల్లీ అందం రకుల్ ప్రీత్.. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత మోడలింగ్ చేసింది. ఆ తర్వాత హిందీలో తన లక్‌ను పరిక్షించుకుంది. అయితే పెద్దగా వర్కౌట్ అవ్వలేదు. అప్పుడు తెలుగులో 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' మూవీ చేసింది. ఈ సినిమా తనకు మంచి అవకాశాలను తీసుకొచ్చింది.ఆ తర్వాత రకుల్ ఫేట్ మారిపోయింది. వరుసగా స్టార్ హీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక ఈ మధ్య పెద్దగా ఆఫర్స్ రాకపోవడంతో తాజాగా పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత ఎప్పటిలాగే ఆమె తన సినిమాల్లో, వెబ్ సీరిస్‌ల్లో నటించనుందట.లౌక్యం, నాన్నకు ప్రేమతో, ధృవ వంటి హిట్ సినిమాలు రకుల్ ఖాతాలో ఉన్నాయి. కాగా.. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ పరిస్థితి ఏం బాగాలేదని అంటున్నారు. ప్రెజెంట్ అవకాశాల్లేక ఆమె సతమతమవుతున్నారని తెలుస్తోంది. దీంతో రెమ్యూనరేషన్ విషయంలో కాస్త సడలింపు ఇచ్చిందట రకుల్.రకుల్- జాకీ భగ్నానీ జంట ఈ ఏడాది ఫిబ్రవరి 21న ఈకో- ఫ్రెండ్లీ పద్ధతిలో గోవాలో పెళ్లి చేసుకుంది. ఇందుకు సంబంధించిన పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. రకుల్ కి పెద్ద ఎత్తున విషెస్ చెప్పారు ఆమె ఫ్యాన్స్.ఇక రకుల్ ఆస్తుల విషయానికొస్తే.. ఈ భామకు హైదరాబాద్, విశాఖపట్నంలో మూడు జిమ్స్ ఉన్నాయని తెలుస్తోంది. వీటితో పాటు కోటీ రూపాయల మెర్సిడెజ్ బెంజ్, 70 లక్షల రేంజ్ రోవర్ స్పోర్ట్స్ కారు, రూ.75 లక్షల బీఎండబ్ల్యూ 520డీ కారు, 35 లక్షల ఆడీ 3 కారు, 2.96 కోట్ల మెర్సిడెజ్ మెబాజ్ జీఎల్ఎస్600 కారు, వీటితో పాటు కొన్ని స్థిరాస్తులు కూడా ఉన్నాయని తెలుస్తోంది. మొత్తంగా 50 కోట్ల వరకు ఆస్తులు ఉన్నాయని సమాచారం.



# గేమ్ ఛేంజర్ పాప.. స్టన్నింగ్ గ్లామర్ షో

